
తెలుగులో స్త్రీవాద దృక్పథంతో వచన రచనలు చేస్తున్న కొద్దిమందిలో కుప్పిలి పద్మ ఒకరు. దశాబ్ద కాలంగా రచనలు చేస్తున్న ఆమె ఇప్పటివరకూ ' వడగనీడ ', ' గుల్మొహర్ ఎవెన్యూ' నవలలు, 'అమృత వర్షిణి ' శీర్షికన ఒక ప్రేమలేఖల సంపుటాన్నీ, ఒక కథా సంపుటాన్నీ వెలువరించారు. పద్మ రచనల్లో స్త్రీ పాత్రలు విషణ్ణ వదనాలతో సాక్షాత్కరిస్తాయి. సున్నితమైన మానవ సంబంధాల్ని సజీవంగాపట్టి చూపిస్తాయి. విచ్ఛిన్నమౌతున్న సంబంధాల వెనుక వికృతంగా నవ్వుతున్న పురుషాహంకారంపై పెనుధిక్కారాన్ని గుప్పిస్తాయి. ఆఖర్న, సరికొత్త మానవ సమాజ ఆవిష్కరణ దిశగా చూపుడు వేలును సారిస్తాయి. తాము కోరుకునే స్వేచ్ఛా ప్రపంచం వేపు నిష్కర్షగా నడిచిపోతాయి.



## కుప్పిలి పద్మ

# సముద్రం

### నవలిక

సముద్రం వేల కెరటాల చేతుల్తో పిలుస్తోంది. మా ఇంటికి సముద్రానికి మధ్య కొబ్బరితోట మాత్రమే వుండేది. ఏ గది కిటికి నుంచి చూసినా సముద్రం కనిపిస్తుండేది.

ఆకాశమంతా మేఘాలు గాఢంగా కమ్ముకునేవేళ సముద్రపు గర్జనలూ, నింగిలో నిండుగా జాబిల్లి కాంతులీనేవేళ సముద్రపు తుళ్లింతలూ, సూర్యుడు ఉదయించేవేళ బంగారు తళుకుల సముద్రం, సూర్యాస్తమయ వేళ సింధూర మెరుపుల సముద్రం - అసలు ఈ బంగాళాఖాతం నన్ను ఆకర్షించనిదెప్పుడు?

ట్యూషన్ మాస్టారు నాకు పాఠాలు చెపుతూ వున్నా నా చూపులు ఎప్పుడూ ఎగిరిపడే అలల వైపే వుండేవి.

నాన్నగారు వ్యాపారరీత్యా ఉత్తరదేశం వెళ్లటంతో మా చదువులు పాడుకాకూడదని నన్నూ, అన్నయ్య సందీప్‌ని,చెల్లాయి స్వర్ణలేఖని అమ్మమ్మ దగ్గర వదిలారు. చిన్న తమ్ముడు అమ్మ దగ్గరే నాన్నమ్మగారింట మొగల్తూరు లో వుండేవాడు.

రా. రమ్మని ఆహ్వానం.

నిరంతర ఆకర్షణ. సముద్రంవైపు పరుగులుతీసే కాళ్లని ఏనాడూ నేను ఆపే ప్రయత్నం చేయలేదు.

అనిపించినప్పుడల్లా బడి ఎగ్గొట్టి జాలరి వాళ్లతో సముద్రంపైకి వెళ్లటం. వాళ్ళు చెప్పే సముద్రపు కథలు, పాడే పడవపాటలు ఎంతో ఆసక్తిగా, ఇష్టంగా అనిపించేవి.

పుస్తకాల సంచితో పడవ ఎక్కేదాన్ని. పడవ కెరటాలని దాటుకొని అలలపై అటు ఇటు వూగుతూ ఒడ్డు నుంచి దూర,దూరంగా వెళ్లిపోతోంది. ఉదయపు ఎండపడి సముద్రం తళతళా మెరుస్తోంది.

తెల్లగా,నీలంగా,నల్లగా,పచ్చగా ఎన్నెన్ని రంగులో. ఎప్పుడూ ఒకే వర్ణంతో కనిపించని ఆ సముద్రం నిత్యవింతే. ఎగిరే సముద్రపు పిట్టలని చూస్తుంటే వాటిలా ఎగరాలనిపించేది.

జాలరిపిల్లల శిష్యురాలిని. ఈత నేర్పింది ఆ పిల్లలే. చల్లని నీళ్లలో ఇష్టమొచ్చినంతసేపు ఈత కొట్టేదాణ్ని. వల ఎలా విసరాలో చూపించేవాళ్లు. కానీ, చిన్నదాన్ని కదా! నా చేతుల బలం వల విసరటానికి సరిపోయేదికాదు.

ఒక రోజు బడిలో పంతులమ్మగారు పాఠం చెపుతూ,

"సముద్రం నీలంగా వుండును" అన్నారు.

"కాదు" అన్నాను.

"ఎవరది?"

చెయ్యి ఎత్తాను.

"నీలం కాదా?! మరే రంగులో వుంటుంది?" అడిగారామె.

"తెలుపు,పచ్చ,నలుపు,వూదా... చాలా రంగుల్లో వుంటుంది" అన్నాను.

"ఎవరు చెప్పారు?"

"ఎవ్వరూ చెప్పలేదు"

"నీకు ఎలా తెలుసు?"

"చూశాను"

"ఎక్కడ"

"ఇక్కడే. సముద్రాన్ని."

"అన్ని రంగులు వుండవు. నీలంగా వుంటుంది."

"నో టీచర్. నేను చూశాను"

"అలా కనబడతాయి. కానీ నీలంగానే వుంటుంది. ఇంక మాట్లాడకుండా పాఠం విను" కసిరారు పంతులమ్మ.

క్వార్టర్లీ పరీక్షలొచ్చాయి.

"సముద్రం ఏ రంగులో వుండును" అనే ప్రశ్నకి నేను చూసిన రంగులన్నీ రాసాను.

మార్కులు తక్కువ వచ్చాయి. అయినా సరే సంవత్సరాంతర పరీక్షలో అదే ప్రశ్న వచ్చినా ఒక్క 'నీలం' అనే రాయలేకపోయాను.

ఇంట్లో స్త్రీలు ఎవ్వరూ పరాయి మగవాళ్ల కంటపడేవారు కాదు. నమ్రతగా వుండేవారు. అందరి అవసరాలూ తీర్చేవాళ్లు. పైట భుజాల చుట్టూ నిండుగా కప్పుకునే ఇంట్లోమగవాళ్ల ముందు తిరిగేవారు. ప్రతి చిన్న విషయానికి అమ్మమ్మపై విరుచుకుపడే తాతగారంటేకోపం. నేనెప్పుడూ అమ్మమ్మ పక్షమే.

ఒక రోజు మా ఊరికి మమ్మల్ని తీసుకు రమ్మంటూ మా నాన్నగారు ఓ వ్యక్తిని పంపించారు. అతని వెంట మేమంతా మొగల్తూరు వెళ్లాం. నాకు గుర్తున్నంతవరకు నాకు ఇష్టం లేని పనిచేయడం అదే ప్రథమం.

అంతే ఆ తరువాత ఏదీ నా చేతుల్లో లేకుండా పోయింది. నాన్నగారి అతిక్రమ శిక్షణలో నా చదువు సాగింది. ఇంటికంటే కాలేజీలో గడపటం నాకు హాయినిచ్చేది. సీనియర్స్ అందరితో కబుర్లు చెప్పేదాన్ని. వాళ్ల కట్ చేసే జోక్స్‌కి ఎంతనవ్వు వస్తే అంత నవ్వూ నవ్వేదాన్ని. ఉత్తినే మౌనంగా కూర్చోలేకపోయేదాన్ని. ఎప్పుడూ వో నలుగురిని పోగేసుకుని కబుర్లు చెప్పేదాన్ని. లైబ్రరీలో 'సైలెన్స్ ప్లీజ్' బోర్డుని లెఖ్ఖచేసేదాన్ని కాదు.

నాకు పై చదువులు చదవాలనివున్నా సంబంధం కుదిరితే ఈ శ్రావణంలో పెళ్ళి చేసేయాలని ఇంట్లోవాళ్ళనుకుంటున్నారు. 'పెళ్లి చేసుకుంటే ఎలా వుంటుంది.' ఓరోజు స్వర్ణలేఖని అడిగాను.

"బోల్డన్ని చీరలు, నగలు వస్తాయి" అంది.



పెళ్లంటే అంతేనా?

డిగ్రీపరీక్షలు రాసాను. రిజల్ట్స్ కూడా రాకమందే పెళ్లి నిశ్చయం చేసేశారు.

"ఆ అబ్బాయిని నేను చూడలేదు. ఆ అబ్బాయి నన్ను చూడలేదు. పెళ్లి ఎలా కుదిరింది?" అమ్మని నిలదీసాను.

"మనలో పెళ్లికి ముందు ఒకరిని ఒకరు చూసుకోరు కదా. పెద్దాళ్లే అన్నీ మాట్లాడుకుని నిశ్చయం చేస్తారు." అంది అమ్మ.

"మా ఇద్దరికి నచ్చొద్దా"

"నువ్వు నచ్చకపోవటం ఏంటీ! ఇంత అందం నీకు ఎలావచ్చిందాని నేనే ఆశ్చర్యపోతుంటాను" అంది అమ్మ.

"నాకు అబ్బాయి నచ్చొద్దా!"

"అబ్బాయి బాగున్నాడు"

పెళ్లికి పునాది అందమా?

"ఏమో! నాకు అప్పుడే పెళ్లి చేసుకోవాలని లేదు. చదువుకుంటాను" అన్నాను.

"పిచ్చిగా మాట్లాడకు" కసిరింది అమ్మ.

నన్నో తెలివితక్కువ దానికింద జమకట్టి ,అమాయకురాలిగా తలపోసి, నా జీవితాన్ని ఉద్ధరిస్తున్నామనే గొప్ప నమ్మకంతో ఇల్లు ఇల్లంతా ఏకమై నా బుగ్గని చుక్క పెట్టేశారు.

ఇంట్లోంచి పారిపోవడాలు, ఆత్మహత్యా ప్రయత్నాలు... ఇల్లాంటివి ఏవీ నా మనసులోకి రాలేదు.

సమాజమంతా స్త్రీ జీవితంలో అతిముఖ్యం అని బలంగా నమ్మిన పెళ్లి నా జీవితంలో ప్రకాష్‌తో జరిగిపోయింది.

తమ బాధ్యత తీరిందని ఇటు,అటూ పెద్దలూ, పిన్నలూ అంతా తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు,నేను తప్ప.....!

మొదటిరాత్రి....

ఈ పదం వినటమే చాలా చికాకుగా వుంటుంది. ఇంక తెల్లచీర..మల్లెపూలు...పాలగ్లాసు మనసుని చక్కిలిగింతలు పెట్టని మనుష్యుల పరాచికాలు విసుగ్గా వున్నాయి.

'నాగమణీ...నాగమణీ....'స్టయిల్‌లో 'స్వప్నసుధా....స్వప్నసుధా....'పాట అందుకుంది వో అమ్మాయి.

వెంటనే కోరస్సు అందుకున్నారు ఉత్సాహంగా ఇంకొంత మంది స్త్రీలు.

నవ్వులు....

తెల్లచీరా ఇష్టమే...మల్లెపూలూ ఇష్టమే. ఇష్టంలేనిదంతా ముక్కూమొహం తెలియని అతనికోసం ఇవన్నీ చేయటం.

స్వభావ సిద్ధంగా ప్రశ్నించే గుణానికి, చదివిన సాహిత్యం ఇచ్చిన పదును తోడై రగుల్తున్న భావాలు, మరోవైపు పెరిగిన వాతావరణంపై ఇష్టాయిష్టాలు నాలో ఘర్షణ పడుతోంటే గదిలోకి పంపించారు.

తలుపులు మూసుకున్నాయి, హృదయానికి కూడానా....

"హాయ్"

తలెత్తి చూశాను.

తెల్లని బట్టలు, నిలువెత్తు మనిషి కంటే ముందు ప్రస్ఫుటంగా అతని చేతుల్లో కనిపించింది కామసూత్ర ప్యాకెట్టు...పూజాబేడీ యాడ్‌తో.

** ** **

వారం రోజులు గడిచాయి. ప్రకాష్‌కి భౌతికంగా బాగా పరిచయమయ్యాను.కానీ మానసికంగా అణువంతైనా దగ్గర కాలేకపోయాడు. శారీరకంగా అతనికి చేరువ కాలేకపోయాను. అతని చేయి తగిలితే గొంగ[illegible]రుగు మీద పడినట్టుండేది. స్నేహం లేకపోవటమో, పెళ్లంటే ఆసక్తి లేకపోవటమో, దాంపత్య జీవితం గురించి అవగాహన లేనందునో రాత్రులన్నీ భయంగా, అసహ్యంగా మారిపోయాయి. వెన్నెల, నక్షత్రాలు, నిర్మలాకాశపు సోయగాలు మర్చిపోయాను.

పెళ్లికి ముందు అతను, అతని తల్లిదండ్రులు చూసింది మావాళ్లు ఇచ్చే కట్నం,కానుకలు,ఇంటిగౌరవం,సాంప్రదాయం,పరువు,ప్రతిష్ఠ, నా ఫోటో.

అతనిది మంచి ఛాయ, ఆరు అడుగుల పొడవు. నన్ను చూడగానే అతను ఎంతో నిరాశ చెందాడు. ఆ నిరాశని దాచుకోవాలని ఏమాత్రం అనుకోలేదు.

"నీ ఎత్తు ఎంత?" అడిగాడు ప్రకాష్.

"5 అడుగుల 5 అంగుళాలు"

"కనీసం ఫైవ్ సెవనైనా కాదు. నా అందానికి మాధురీ దీక్షిత్ అంత అందమైన అమ్మాయి జోడీగా వుంటుంది. ప్చ్! ఏంటో ఇలా అయిపోయింది" అన్నాడు.

ఇటువంటి మాటలు నాలుగైదుసార్లు భరించాను. ఐదోసారి ఇంక భరించలేక "నీకు నచ్చిన అమ్మాయినే చేసుకోలేకపోయావా" అన్నాను.

"మనలో అమ్మాయిలను ముందు చూపించరుగా. మా నాన్నగారికి, ఈ పద్ధతులకి విరుద్ధంగా చేయడం ఇష్[illegible]డదు. అది సరే 'నువ్వూ' అని మాట్లాడతావేం?' మీరు' అనా[illegible] అందం సరే కనీసం మర్యాదలూ తెలియవా" కసిరాడు ప్రకాష్.

అన్ని బంధాలకంటే వివాహబంధం అతిముఖ్యమైందంటారుగా. భార్యాభర్తల అనుబంధానికి మించిన అనుబంధమూ లేదంటారు. అయినా భార్య భర్తని 'మీరు' అని మన్నించాల్సిందే. మన్నింపులు దగ్గరితనాన్ని ఇవ్వవుకదా. భర్తలు మాత్రం 'అది', 'ఇది','వొసే' అని పిలవటం తనెన్నిసార్లు వినలేదు!?

అందంగా లేననే ప్రకాష్ అసంతృప్తి. ' పచ్చని ఛాయ, మంచి ఎత్తు, కన్నుముక్కు తీరుగా, బారెడు జడ మా స్వప్నకేం బంగారు బొమ్మ. ఏ ఇంటి కోడలైనా, స్వప్నను చూసి ఇంటిల్లిపాది మురిసిపోతారు ' తరచుగా అందరితో అనే అమ్మమ్మకి తెలిస్తే ఏమంటుందో?!

ప్రకాష్ వాళ్లది పెద్ద ఇల్లు.

ఇంటి చుట్టూ పెద్ద ఆవరణ. పూల చెట్లతో పరిమళిస్తుండేది.

ఇంట్లో ప్రకాష్ అమ్మగారు అన్నపూర్ణ, నాన్నగారు నారాయణమూర్తి, చిన్న చెల్లెలు అపర్ణ.

ప్రకాష్ పెద్దక్క అనంత, చిన్నక్క ఆదిలక్ష్మి ఇదే వూర్లో వుం

టారు. ప్రకాష్ అన్నయ్య ప్రభాకర్ సొంత పల్లెలో వుంటూ వ్యవసాయం, చేపల చెరువులు చూసుకుంటున్నారు. అతనికి ఇద్దరు అబ్బాయిలు, ఒక పాప. పిల్లలు అన్నపూర్ణగారి దగ్గరే చదువుల నిమిత్తం వుంటున్నారు. ఇల్లెప్పుడు మనుషులతో హడావుడిగా వుంటుంది.

వంటమనిషి, పనిమనిషి, నౌకర్లు వున్నా ఇంట్లో వంటంతా ఇంట్లోని ఆడవాళ్లే చేస్తారు. వడ్డిస్తారు. వంటమనిషి స్టేటస్ సింబల్.

ప్రకాష్ వాళ్ల ఇంటికి వెళ్లిన రెండవరోజు రాత్రి అతనితో అలసిపోయిన నా శరీరం మత్తుగా నిద్రపోతోంది. భుజంమీద గట్టిగా చరుస్తుంటే మెళుకువ వచ్చింది. నిద్రమత్తు కళ్లకి అస్పష్టంగా ప్రకాష్ కనిపించాడు.

" కాఫీ " అన్నాడు.

" ఏంటీ? "

"కాఫీ కావాలి"

నిద్రకళ్లతో వంటింట్లోకి వెళ్లి కాపీ చేసి తీసుకొచ్చి ప్రకాష్‌కి ఇచ్చాను. ఒక్క గుక్క తాగి, "ఏంటిది" అన్నాడు.

"కాఫీ"

"కాఫీయా"

"ఆc"

"డికాషన్ తీయలేదా" అడిగాడు.

"అర్జెంట్‌గా కావాలన్నారుగా. డికాషన్ తీసే టైమ్ ఏదీ?" అన్నాను.

"లేపేవరకు ముసుగు పెట్టకుండా కాస్త ఏ ఐదింటికో లేచి పిల్ల[illegible]య్యొచ్చుగా" అన్నాడు.

"ఐదింటికా? నేనెప్పుడూ ఐదింటికి లేవలేదే" అన్నాను.

"అలవాటు చేసుకో. అలారం పెట్టుకో. ఆరుగంటలకల్లా ఎక్సర్‌సైజ్ చేయటానికి వెళతాను. వెళ్లేముందు కాఫీ తాగటం అలవాటు. అటునుంచి తిరిగొచ్చి స్నానం చేసి ఫ్రూట్ జ్యూస్ తాగుతాను. తరువాత బ్రేక్‌ఫాస్ట్ " అన్నాడు.

గడియారం వైపు చూసాను. పావుతక్కువ ఆరు. అయ్య బాబోయ్! ఇదెక్కడి గొడవ. రాత్రి పదకొండున్నర వరకు అన్నపూర్ణగారి వెంట వెనక వెనకే వంటింట్లో తిరగాలి. ఎంతరాత్రి అయినా పడుకోబోయే ముందు స్నానం చేయటం అలవాటు. స్నానం చేసి పక్కమీద వాలేసరికి పన్నెండు . అప్పటికి ప్రకాష్ వో నిద్రతీసేసి వుంటాడు. తిరిగి ఏ రెండింటికో అతని సేవ ముగిసేక నిద్రపోవటం. తిరిగి ఐదింటికే నిద్ర లేవాలంటే విసుగ్గా వుంటుంది. ప్రకాష్ మధ్యాహ్నం నిద్రపోయేవాడు. తనకు మధ్యాహ్నం నిద్రపోవడానికి కుదిరేది కాదు. కొత్త పెళ్లికూతుర్ని చూడడానికి వచ్చేవాళ్ల ముందు కూర్చోవటంతోనే బిజీ. నిద్రసరిగ్గా లేకపోవటంతో రోజంతా డల్‌గా వుండేది.

ఎక్సర్‌సైజ్ చేసొచ్చి స్నానానికి బాత్రూంలోకి వెళ్లిన ప్రకాష్

"స్వప్నా....స్వప్నా...." కేకలేస్తుంటే వంటింట్లో బత్తాయి రసం తీస్తున్న నేను చేతిలో బత్తాయి చెక్కతోనే మేడమీద వున్న ప్రకాష్ గదిలోని అటాచ్డ్ బాత్‌రూమ్ దగ్గరికి ఏమైందోనని పరిగె[illegible]ట్టే వెళ్లాను.

"[illegible]జర్ ఆన్ చేయలేదా" అడిగాడు

"లేదు"

"నేనొచ్చేసరికి ఆన్ చేయాలని తెలియదా"

మౌనంగా వుండిపోయాను.

బాత్‌రూమ్‌నుండి బయటికి వస్తూ "ఆన్ చెయ్యి" అన్నాడు.

ఇంతలా అరిచే బదులు తనే గీజర్ ఆన్ చేసుకోవచ్చు కదా, చేయడు. ఎక్కడో వంటింట్లో పనిలో వున్న నేనే వచ్చి ఆన్ చెయ్యాలి. గీజర్ ఆన్ చేసి వంటింట్లోకి వెళ్లాను.

"ఏంటమ్మా" అడిగారు అన్నపూర్ణ.

"గీజర్ ఆన్ చేయటానికి. అక్కడే వున్నారుగా. తనే ఆన్ చేసుకోవచ్చుగా" అన్నాను.

"అంతా వాళ్ల నాన్నగారి పోలికమ్మా. ఆయనా ఏ పనీ సొంతంగా చేసుకోలేరు. అన్ని పనులూ నేను చేయాల్సిందే." మురిపెంగా అన్నారామె.

"అన్ని పనులు చేయటానికి విసుగ్గా వుండదాండీ" అన్నాను.

"మనవాళ్ల పనులు చేయడానికి విసుగెందుకు " నవ్వుతూ అన్నారు.

మనవాళ్ల పనులా?! భర్త మనవాడేనా?! నిజంగా మనవాడే అయితే అన్ని పనులుచేయించుకుంటాడా?!

"ఏంటమ్మా ఆలోచిస్తున్నావ్..పనుల గురించా...!ఈ పనులకోసమేగా పెళిళ్లు." అన్నారు.

"స్వప్నా...స్వప్నా...." తిరిగి పిలుపు.

గదిలోకి వెళ్లాను.

"టవల్" బాత్‌రూమ్‌లోంచి ప్రకాష్ అరుస్తున్నాడు.

టవల్ ఇచ్చి వంటింట్లోకి వెళ్లాను.

డైనింగ్ టేబిల్ మీద బ్రేక్‌ఫాస్ట్ సర్దుతుంటే తిరిగి

"స్వప్నా...స్వప్నా..." అరుపు.

నేప్‌కిన్‌తో చేతులు తుడుచుకుంటూ వెళ్లాను.

నడుము చుట్టూ టవల్ చుట్టుకుని మంచం దగ్గర ప్రకాష్ నిలబడి వున్నాడు.

"బట్టలు ఏవి?"

"ఏం బట్టలు!?"

"నావి"

"మీ బట్టలు నాకేం తెలుసు?"

"ఇప్పుడు నేను వేసుకోవలసిన బట్టలు"

"మీరేం బట్టలు వేసుకుంటున్నారో నాకెలా తెలుస్తుంది?" అన్నాను.

"నేనేం బట్టలు వేసుకోవాలో ఏవి వేసుకుంటే బాగుంటానో నీకేం తెలియదా"

" నాకెలా తెలుస్తుంది?" తెల్లబోయాను.

"ఇవి నా బట్టలు. చూడు. ఇందులో ఇవాళ ఏం వేసుకోవాలో తీసి ఇవ్వు." వార్డ్రోబ్ తలుపు తీసి అన్నాడు.

"మీకు ఏవి నచ్చితే అవి వేసుకోండి." అన్నాను.

"నీకు నచ్చినవి తీసి ఇవ్వు"

'ఇదెక్కడి గొడవా' అనుకుంటూ చేతికి అందినవి తీసి ఇచ్చాను.

అతను అవి తీసుకుంటూ

"రేపట్నుంచి నేను స్నానం చేసి వచ్చేసరికి బట్టలు తీసి రెడీగా వుంచు " అన్నాడు.

'ఆc.. ఊc'అనకుండా కిందికి వచ్చాను.

ప్రకాష్ డ్రస్ చేసుకుని డైనింగ్‌టేబుల్ దగ్గరికి వచ్చాడు. పళ్లెంలో ఇడ్లీలు పెట్టి చట్నీవేశాను. అతను నా వంకా, కుర్చీ వంకా మార్చిమార్చి చూస్తున్నాడు. అతని చూపులలో అసహనం వుంది. కానీ, ఆ అసహనం ఎందుకో అర్థం కాలేదు.

"కుర్చీని లాగటం తెలియదా...ఎలా కూర్చోవాలి?" అన్నాడు.

"ఇదేమైనా రెస్టారెంటా...నేనేమైనా సర్వర్నా. రాగానే సలాంకొట్టి కుర్చీలాగి కూర్చున్నాక వంగి వంగి 'జీ వజూర్' అంటు వడ్డించడానికి !' అనుకుంటు కుర్చీ లాగాను. కూర్చున్నాడు. తినటం పూర్తయింది. కాఫీ తాగుతూ,

"నువ్వింకా స్నానం చేయలేదా" అన్నాడు.

"లేదు"

"ఉదయమే లేచి స్నానం చేసి పూజ చేసే అలవాటు లేదా!" అడిగాడు

"స్నానం చేయటం అలవాటే. పూజే లేదు." మామూలుగా చెప్పాను.

"మీ ఇంట్లో పూజలు చేయరా"

"చేస్తారు."

"నువ్వెందుకు చేయవూ"

"ఏమో"

"ఏమో ఏంటి?!.... ఏం, దేవుడంటే భక్తి లేదా! అడిగాడు.

భక్తి!

నిజం చెప్పొద్దూ ... నేనెప్పుడూ 'దేవుడు వున్నాడా, లేడా' అని ఆలోచించలేదు.

"ఏం... చేస్తావా?" అడుగుతున్నాడు ప్రకాష్.

అతని వైపు చూశాను. కళ్ళ నిండా ఆజ్ఞ

"ఎందుకు?"

"ఏంటి?"

"రోజూ ఎందుకు చెయ్యాలి"

ప్రతి మనిషికి క్రమశిక్షణ చాలా అవసరం. రోజూ ఉద

## పద వ్యూహం

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | ■ | 4 | | 5 | | 6 |
| | ■ | | ■ | 7 | 8 | | ■ | | ■ | |
| 9 | 10 | ■ | 11 | | | | | ■ | 12 | |
| 13 | | 14 | ■ | 15 | | | ■ | 16 | | |
| 17 | | | 18 | ■ | | ■ | 19 | | | |
| ■ | | ■ | 20 | | | | | ■ | | ■ |
| 21 | | 22 | | ■ | | ■ | 23 | 24 | | 25 |
| 26 | | | ■ | 27 | | 28 | ■ | 29 | | |
| 30 | | ■ | 31 | | | | | ■ | 32 | |
| | ■ | 33 | ■ | 34 | | | ■ | 35 | ■ | |
| 36 | | | | | ■ | 37 | | | | |

**ఆధారాలు:**

**అడ్డము:**

1. స్వర్ణవేధి-ముట్టుకుంటే బంగామయ్యేది(5)
4. జీవనగానం శూన్యరహితమై ఎదురుతిరిగింది(5)
7. మానవత్వంలో నీవు లేవు(3)
9. నభోవీధి-రస్తా వదిలేయ్(2)
11. నారాయణుడు నరునికి బోధించినది-భగవంతునిగీత(5)
12. వినుతా! మధ్యమ వెళ్లిపోతే సువాసనఎదురుతిరిగింది(2)
13. సురంజనలో మత్తు పదార్థం తీసెయ్(3)
15. జాగ్రత్త!చివర వత్తి చెప్పకు (3)
16. విదేశ పయనంలో ప్రయాణం రద్దు అయ్యింది(3)
17. సంతకోన సరిదిద్దితే పరుల కోసం కాదు(4)
19. స్వదేశీయం కాదు(4)
20. గ్రాసకుసుమములు(5)
21. సతత మధ్య అక్షరంచేరిస్తేఒకవిధంగాపరితపించడం (4)
23. వెలకు దొరికే ఆలియా? (4)
26. మాయచేయువాడు లేదా మాయకాడు(3)
27. పడమరలో రెండవ పరుషపదం లేదు(3)
29. జాణను నీవు జాణవేనా అని అడుగు(3)
30. చెట్టుమూలము, అన్యము అని కూడా అర్థము(2)
31. పరుల మంచి పదంమధ్యలో ఇంగ్లీషు అతడు(5)
32. ముద్రగడ తొలిసగం(2)
34. భాగమనాది లో గది లేదు(3)
36. వేణునాదం-చంద్రగుప్తుని తల్లితో ప్రారంభం(5)
37. దేవీవాలాలు సర్దితే ఇచ్చిపుచ్చుకోవడాలు(5)

**నిలువు:**

1. వనతపసు-సర్దితే గాలితనయ(5)
2. దాసరికి శిరచ్ఛేదం చెయ్-తప్పుకాదు-బేసికాదు(2)
3. జాగ మాది-తలక్రిందులుగా చూడు(4)
4. మానవద్గీతలో హిందీ తల్లి లేదు(4)
5. ప్రవహించునది-అందులోనే చివరవుంది(2)
6. జీవితపు లక్ష్యం వంటిది(5)
8. తొమ్మిది గ్రహాలను పూజించడంలో గొప్పదనం, విఠలాచార్య దర్శకత్వం వహించిన ఒక సినిమా(9)
10. మీల్స్ హోటళ్ళ ముందు బోర్డుపై అలారాసి వుంటుంది(7)
12. పరదేశ పయనం(7)
14. తలక్రిందులైన కొండల మధ్య ప్రదేశం(2)
16. దేవేరిహ్రస్వరూపంలో శీర్షాసనం వేసింది(2)
18. అసంగతం కాదు(3)
19. విలువే-చివర ఏత్వం దీర్ఘమక్కర్లేదు(3)
21. ఒకచోట కూడుట-సభవంటిదే(5)
22. మనవి మధ్యన లేదు(2)
24. పూలజాతి ఆద్యంతాలు అదృశ్యం(2)
25. లావాద్రవం-చివరవాలుతో బహువచనం(5)
27. పరమ భాగవతంలో మగత తీరిపోయినా ఇతర అభిప్రాయమే(4)
28. రత్నాలా?-సాగదీసి అడుగు(4)
33. కాళీపట్నంలో వూరు లేదు-శూన్యం(2)
35. "...మాతరం"(2)

యమే ఎక్సర్‌సైజ్ చేసి, స్నానం చేసి పూజ చేయటం చాలా ముఖ్యం"

క్రమశిక్షణా!

నాన్నగారు ఇలానే క్రమశిక్షణ అంటూ ఫలానా టైమ్‌కి లేవాలి, ఈ వేళకి ఇక్కడ వుండాలి అంటూ హడలెత్తించేసేవారు. ఇప్పుడు ప్రకాష్ విధిస్తున్న క్రమశిక్షణలో పెరగాలా! అంటే జీవితమంతా ఇంతేనా! నేను ఎప్పుడూ ఇలా నాన్నగారో , ప్రకాషో విధించే క్రమశిక్షణలోనే వుండాలా! నేనేనా ఇలా..?అంతా ఇంతేనా...!?

నాక్కావలసిన డిసిప్లెయిన్‌ని నేనే అలవర్చుకోలేనా! అసలు నాకే క్రమశిక్షణ కావాలా?

"నువ్వు టిఫిన్ తినమ్మా" డైనింగ్ టేబుల్ దగ్గరికి వస్తూ అన్నారు అన్నపూర్ణ.

"తనింకా పూజ చేయలేదమ్మా " చప్పున అన్నాడు ప్రకాష్.

"తనింకా ఇప్పుడేగా ఈ ఇంటికి వచ్చింది. కాస్త అలవాటు పడనీ. రామ్మా."అన్నారు అన్నపూర్ణ.

"నువ్విలా వెనకేసుకురా. తర్వాత అసలు మాట వినదు" కఠినంగా అన్నాడు ప్రకాష్.

'ఏంటీ మనిషి!? ఇలా మాట్లాడతాడు.'..... అక్కడ నుంచి తప్పించుకోవడానికన్నట్టు "స్నానం చేసొస్తాను" అని గదిలోకి వెళ్లాను.

బట్టలు తీసుకుని బాత్‌రూమ్‌లోకి వెళుతుంటే "రుమాలు" అంటూ ప్రకాష్ వచ్చాడు.

# విడిపోతే తప్పులేదు

## ఎస్వీ కృష్ణారెడ్డి

వరుస సినిమా హిట్లతో తెలుగు సినీ పరిశ్రమలో అగ్రశ్రేణి దర్శకుల చెంతన చేరిపోయారు ఎస్వీ కృష్ణారెడ్డి. అశ్లీలంలే[illegible] సంప్రదాయం తనదని చెప్పుకునే ఎస్వీకి 'టాప్‌హీ[illegible] సినిమానుంచి సక్సెస్ గ్రాఫ్ స్పీడు నిదానించింది. మాయలోడు, యమలీలవంటి చిన్న చిత్రాలతో



పెద్ద హిట్లను సాధించిన కృష్ణారెడ్డికి టాప్‌హీరో,వజ్రంవంటి పెద్ద హీరోల పెద్ద చిత్రాలు అనుకున్నంత పేరు తెచ్చి పెట్టలేకపోయాయి. పైపెచ్చు అపజయాల దిశలో ఎస్వీ అన్న విమర్శలకూ దారితీశాయి. చిత్రాల జయాప జయాలతో నిమిత్తం లేకుండా తనదైన బాణీలోనే సినిమాలు తీస్తూ పోతాననే కృష్ణారెడ్డిలోఆత్మవిశ్వాసం పాలు ఎక్కువే. అది అహంకారం అని కూడా ఇండస్ట్రీస్‌లో కొంత ప్రచారం వుంది. సెంటిమెంట్ కథల మీద గట్టినమ్మకం వున్న ఈ తెలుగు దర్శకుడు మొదట్నుంచీఒకేయూనిట్‌తో సినిమాలు తీస్తున్నారు. కృష్ణారెడ్డి మనీషా యూనిట్ సభ్యులు విడిపోతున్నారన్నది పరిశ్రమలో ఇప్పుడు వినిపిస్తున్న కొత్త వార్త! కొత్తదనం కోసం విడిపోతే తప్పేంటి?! అన్నది కృష్ణారెడ్డి ఎదురుప్రశ్న.

ఒక్క నిమిషం ఏం అడుగుతున్నాడో అర్థంకాలేదు.అర్థం అవగానే, "ఎక్కడున్నాయి?" అడిగాను.

"వార్డ్రోబ్‌లో"

ఈరోజు నేనొచ్చాను కాబట్టి ఈ పనులన్నీ అడిగి మరీ చేయించుకుంటున్నాడు. పెళ్లి కాకముందు ఇవన్నీ ఎవరు చేసేవారో అడిగితే? ఏమైనా అంటాడేమోనని కాస్త తటపటాయిస్తూనే,

"ఇంతకు ముందు ఈ పనులన్నీ ఎవరు చేసేవారు? "అడిగాను.

"అమ్మ" చప్పున అన్నాడు.

"ఇవి ఏవీ మీకు చేసుకోవటం రావా?"

"ఏయ్ః. ఏంటా ప్రశ్నా. ఇలాంటివి మేమెందుకు చేస్తాం?" దర్జాగా అన్నాడు.

"మేం అంటే....?"

"మగవాళ్లు..."

ఇంట్లోనూ ఇంతే. అన్నయ్య చదువు కోవడానికని కర్నాటక వెళ్లే వరకు అన్నయ్యకి అన్నం కలిపి నోటికి అందించేది అమ్మ.

"హాస్పిటల్‌కి వెళుతున్నాను." అన్నాడు ప్రకాష్.

"ఆః"

త్వరగా వెళితే బాగుండునన్నట్టు చప్పున అన్నాను.

అతను ఆగిపోయాడు. నావైపు తేరిపారా చూశాడు. ఏమైందో అర్థంకాక అయోమయంగా అతన్నే చూస్తున్న నా దగ్గరికి వచ్చి నడుంచుట్టూ చేతులు వేసి దగ్గరికి తీసుకుని

" ఛ.. దిగులు పడకు. హాస్పిటల్‌కు వెళ్లకతప్పదు కదా. త్వరగా వచ్చేస్తాను" అంటూ ఎడమబుగ్గపై గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు.

అప్రయత్నంగా ఎడమచేత్తో బుగ్గని మెల్లగా తుడుచుకున్నాను.

అతను వెళ్లిపోయాడు. అతను వెళితేనాకు బెంగేంటి? పెద్ద వాన వెలిసినట్టుంటే?!

అతను అలా వెళ్లగానే గుండెలనిండా వూపిరి పీల్చుకుంటూ పక్కపై వాలాను. ఉదయం లేచిన తర్వాత ఒక కప్పు కాఫీ మాత్రమే తాగాను. అప్పుడే 9.30 అవుతోంది. ఆకలి వేస్తోంది. స్నానం చేసే ఓపిక కూడా లేదు. లేవాలి. తప్పదు. పదిగంటలకి ఆడపడుచులిద్దరూ వస్తామని నిన్న ఇంటికి వెళుతూ చెప్పారు. ఇంట్లో అన్నపూర్ణగారు తప్ప, అంతా పెత్తనం చేయడానికి సిద్ధంగా వున్నట్టు వుంటారు. ఆమె స్నేహంగా మాట్లాడతారు.

జడ అల్లుకుని బొట్టు పెట్టుకుని మంచం ఎదురుగా వున్న సింగిల్ సోఫాలో కూర్చున్నాను.

వత్తుగా నిద్రమబ్బు కళ్లని కమ్ముకుంది.

** ** **

ఉవ్వెత్తున ఎగిసిపడుతోన్న కెరటాలు. కారు చీకటి. ఘర్జించే ఆకాశం. ఆ చీకట్లో ఆ ఉధృతానికి ఎదురీదుతూ వెళుతున్నాను. ఎంత ఈదినా తీరం కనిపించటంలేదు. తనలోకి కలుపుకోవాలని తీవ్రంగా యత్నించే సముద్రానికి తలవంచకుండా తీరం చేరాలని పట్టుదలగా ప్రయత్నిస్తున్నాను. ఇంక నా వల్లకాదు. నాలో సత్తువాలేదు. నిరాశా మేఘం మనసుని కమ్ముకునే వేళ దూరంగా మిణుకుమిణుకుమంటూ వెలుగు. రవ్వంత వెలుగు. గోరంత దీపం వెదజల్లే పల్చని కాంతి. చాలు....చాలు....ఆ మాత్రపు వెలుగుంటే నేను చేరాలనుకునే తీరం చేరగలను. ఉత్సాహం,కొత్తశక్తి... బలమంతా పుంజుకుని తీరం వైపు కదులుతున్నాను....అదిగో తీరం, వచ్చేశాను,వచ్చాను...వ....

" స్వప్నా...... స్వప్నా...... బుగ్గపై తట్టి గట్టిగా అరుపు వినిపిస్తుంటే కళ్లు విప్పాను.

తీరమూ లేదు. వెలుగూ లేదు.

ఎదురుగా ప్రకాష్.

ఇదంతా కలా!

"ఎప్పుడూ నిద్రేనా ? కుంభకర్ణుడి నాలుగో చెల్లెల్లా ఎంటా నిద్ర. అక్కయ్య వాళ్ళంతా వచ్చి నీ నిద్ర చూసి ఆశ్చర్యపోతున్నారు. లే. లే. అయినా ఆడవాళ్ళకి పగటి నిద్ర మంచిది కాదు" కేకలేస్తున్నాడు ప్రకాష్.

గడియారం వైపు చూశాను.పన్నెండున్నర అయింది.

ప్రకాష్ మాటలు ఏవి తలకి ఎక్కటం లేదు.చుట్టూ నిలబడి వున్న ఆడపడుచులు, వదిన, వాళ్ల పిల్లలు, చుట్టాల చూపులు నా మీద వున్నాయని తెలిసినా పట్టించుకోవటం లేదు నా మనసు.

మనసంతా ఆ కలపైనే వుంది.

ఎందుకొచ్చింది ?

నాలో అంత శక్తి వుందా ? అంత పట్టుదల వుందా ? నేను చేరాలనుకున్న తీరం ఏమిటి ?

"కొత్త పెళ్ళి కూతిరివి కదా. నిన్ను చూడాలని మా ఫ్యామిలీ ఫ్రెండ్స్ చాలామంది వచ్చారు. నువ్వు యిక్కడ యిలా నిద్ర పోతున్నావ్. రా, త్వరగా కిందకి" అంది అనంత.

అంతా కిందకి వెళుతుంటే వారి వెనకే కిందకి వచ్చాను. డ్రాయింగ్ రూమ్ నిండా ఆడవాళ్లు కూర్చుని వున్నారు. ప్యూర్‌సిల్క్, మైసూర్‌సిల్క్ జరీ చీరలతో గది అంతా రెపరెపలాడుతోంది. చీరలకి అంటుకున్న సువాసనలతో గది అంతా ఘుమఘుమలాడుతోంది.

"రా స్వప్నా" పిలిచిన అన్నపూర్ణగారిని చూస్తే ఆశ్చర్యం వేసింది.

ఇంట్లో ఎంతో సింపుల్‌గా వుండే ఆమె పసుపుపచ్చ వెంకటగిరి జరీచీర రెండు చేతుల నిండుగా బంగారం, మట్టిగాజులు, మెడలో సూత్రాల తాడు కాకుండా నల్లపూసలు, రాళ్ల నెక్లెసుతో నిండుగా వున్నారు.

" మా కోడలు స్వప్నసుధ ." అంటూ నన్ను[illegible]కి పరిచయం చేస్తూ, వాళ్ళనీ నాకు పరిచయం చెయ్యాలని[illegible] ఈమె మిసెస్ మాథూర్, మిసెస్ నారంగ్, మిసెస్ మూర్తి ...... అన్నపూర్ణగారు చెపుతున్న పేర్లేవి లేదు. మనసు అంతా కల చుట్టూ తిరుగుతోంది.

కొత్త పెళ్లి కూతుర్లని అదే పనిగా చూస్తారని తెలిసిన విషయమే. అయినా వాళ్ల చూపులు ఇబ్బందిగా అనిపించాయి.

వీళ్లకి పేర్లు లేవా ? భర్తల పేరుతోనే గుర్తింపా ? నా పేరుని అంతా త్వరలోనే మర్చిపోతారా ? నన్నంతా మిసెస్ ప్రకాష్‌గానే గుర్తిస్తారా ? ఏమో ?

" చాల సింపుల్‌గా వుండే మీ కోడలు " అంది మిసెస్ మూర్తి.

" స్నానం చేయటానికి వెళ్ళినప్పుడు నగలన్నీ తీసేసింది. తను రెడీ అవుతుంటే పిలిస్తే మధ్యలో అలానే వచ్చేసింది" అంది అనంత.

" ప్రకాష్ కంటే రంగు తక్కువే " నిర్మొహమాటంగా అంది మిసెస్ విశ్వనాథన్.

" తమ్ముడి బాధ అదే" అంది అనంత.

వరాలు ట్రే తో అందరికీ కూల్ డ్రింక్స్ తీసుకొచ్చింది.అందరూ తీసుకున్నారు.

నగలు, బట్టలు, స్టీల్ సామానులు - మాటలు మాటలు.

నేనూ వీటి గురించే రేపట్నుంచి మాట్లాడుతుంటానా[illegible]

" అమ్మగారు వైదేహీగారు వచ్చారండి " చెప్పింది [illegible]లు.

"వైదేహినా " అంటూ ఆగిపోయింది మిసెస్ మూర్తి.

" రమ్మను " అంది అనంత.

" హలో డాక్టర్ " అంటూ గుమ్మం దగ్గరే ఆగిపోయాడు ప్రకాష్.

" హాఁయ్ః. కంగ్రాట్స్. సారీ. మీ పెళ్లికి రావటం కాలేదు. ఇప్పుడు కాస్త తీరిక దొరికింది. స్వప్నసుధగారు ర్యాంక్ హోల్డరంట కదా . నాకు యం.బి.బి.యస్.లో సీట్ రావటం అయితే వచ్చింది కాని ఎప్పుడూ ర్యాంక్స్ రాలేదు. ఇంత బ్రిలియంట్ వైఫ్ దొరికినందుకు ఐమస్ట్ కంగ్రాట్యులేట్ యూ " సంతోషంగా చెప్పింది వైదేహీ.

ప్రకాష్ ముఖంలో చిరునవ్వు సిసింద్రీలా ఎగిరిపోయింది. వైదేహీ అతని ముఖంలో మార్పుని గమనించినట్టుంది. ఇంకేం మాట్లాడలేదు.

వరాలు ఇచ్చిన కాఫీ తాగింది. భోజనం చేసి వెళ్ళమన్నా పని వుందని చెప్పి నన్ను మరోసారి గ్రీట్ చేసి వెళ్ళిపోయింది.

చేతినిండా పని వున్నవాళ్లు ఎంత తక్కువగా మాట్లాడుతారో,

ఎదుటివాళ్ళ టైమ్‌ని ఎలా వృథా చెయరో వైదేహిని చూస్తే తెలుస్తుంది.

" ముప్పై ఏళ్ళు వచ్చినా పెళ్లి పెటాకులు లేకుండా ఎలా తిరుగుతుందో " అంది మిసెస్ మూర్తి. " మంచి డాక్టరే కాని అస్సలు సంసారపక్షంగా వుండదు " అంది మిసెస్ నారంగ్.

అదా కథా . వీళ్లందరి ముఖాలు వైదేహీ పేరు వినగానే ఎందుకలా ముడుచుకుపోయాయో తెలిసింది.

" క్లబ్‌లో మగవాళ్లతో సమానంగా టి.టి. ఆడుతుందట.అమ్మా నాన్న ఇక్కడ వుండరు కదా. ఆడింది ఆట. పాడింది పాట " అంది మిసెస్ విశ్వనాధన్.

అన్నపూర్ణగారు ఏం మాట్లాడలేదు. వాళ్ళ మాటలు వింటూ మధ్యలో కల్పించుకొని "భోజనానికి రండి" అన్నారు.

అంతా భోజనానికి కూర్చున్నారు.

నన్నెవరూ వాళ్ళతో కూర్చోమని అడగలేదు. అక్కడ కూర్చోవాలో వడ్డించాలో ప్రకాష్‌గదిలోకి వెళ్ళాలో తెలియలేదు.

ఆంటి నా యిబ్బంది గమనించి " స్వప్నా, ఇలా రామ్మా కాస్త " లోపలి గదిలోకి పిలిచారు.

"ఏమిటాంటి"

" మీ గదిలోకి వెళ్ళమ్మా, ప్రకాష్ భోజనం చేసాడో లేదో కనుక్కో" అన్నారు.

గదిలోకి వెళ్ళేసరికి ప్రకాష్ మంచంపై పడుకొని వున్నాడు. నిద్రపోతున్నాడో, మెలకువగా వున్నాడో తెలియలేదు.

" ఏమండి " మెల్లగా పిలిచాను. ఈ పిలుపు నాకెంతో ఎబ్బెట్టుగా వుంది.

ప్రకాష్ పలకలేదు. నిద్రపోతున్నట్టున్నాడని సోఫాలో కూర్చున్నాను. బాగ ఆకలేస్తూంది. గడియారం వైపు చూశాను. రెండు అవుతోంది. సోఫా పక్కనున్న మెడికల్ జర్నల్ తిరగేస్తూ కూర్చున్నాను.

రెండున్నర అవుతోంటే "భోజనం పెట్టేదేం లేదా" అడిగాడు ప్రకాష్.

" నిద్ర పోతున్నారుగా"

నిద్రా..... ర్యాంక్‌లు తెచ్చుకోవటమే కాని నీకు కొంచమైనా బుర్ర లేదు. నిద్రపోతుంటే లేపొచ్చుగా. అదీ రాదా " చికాకుపడ్డాడు.

ఎందుకీ మనిషి మాటకి ముందే చికాకుపడతాడు.

" ఇలారా " కాస్త మృదువుగా పిలిచాడు.

దగ్గరకి వెళ్ళాను.

" నువ్వు ఎందుకిలా నాకు దూరం దూరంగా వుంటావ్ " అడిగాడు.

నిజం చెప్పొద్దూ అతని ప్రశ్న ఏ మాత్రం అర్థం కాలేదు.

దూరం అంటే ఏ దూరం.

శారీరకమా ? మానసికంగానా ?

నా చెయ్యి పట్టుకొని లాగాడు. మంచంపై వొరిగాను. ఓ ఐదు నిమిషాలు మౌనంగా వుండి " వైదేహీ మా హస్పటల్లో గైనకాలజిస్ట్ . చాల చిన్న వయస్సులోనే డాక్టర్‌గా మంచి పేరు తెచ్చుకుంది.కాని క్యారెక్టర్ అంత మంచిది కాదంటారంత. అసలు బైట తిరిగే ఆడవాళ్ళపై ఎవ్వరికీ గౌరవం వుండదు. చాల చీప్‌గా కామెంట్స్ పాస్ చేస్తారు. ఆ వైదేహీ మాటలకి తబ్బిబ్బైపోకు . ఆవిడకి కాస్త దూరంగా వుండు" అన్నాడు.

" క్యారెక్టర్ ఏంటి ? డాక్టరై వుండి అలా ఎలా మాట్లాడగలుగుతున్నారు" అనేసాను.

" వేపకాయంత వెర్రి వున్నట్టుంది నీకు. ఏంటి ఈ రోజు వుపవాసమా" అతడడిగాడు.

'ప్రకాష్ ఇలా మాట్లాడతాడేంటి ' ఆలోచిస్తూ ఆంటి దగ్గరికి వెళ్లాను.

" ఆంటి, ప్రకాష్‌కి ఆకలేస్తూందట " అన్నాను.

" వడ్డించేసేయ్ " అన్నారు ఆంటి.

వడ్డించాను. ప్రకాష్ తిన్నాడు. ఆంటి కబుర్లలోపడి నా భోజనం విషయం మరచిపోయింది.

నా అంతట నాకు పెట్టుకోటానికి మొహమాటంగా అనిపించింది.

** ** **

నెల రోజులు యిలానే వచ్చేపోయేవాళ్ళతో గడిచిపోయాయి.

' పెళ్ళి అయిన మొదటిరోజుల్లో ఆడపిల్లలందరికీ ఇలాగే వుంటుందా? ' ఆలోచిస్తుంటే కళ్ల మీదకి నిద్ర వచ్చేస్తుంటే పక్కకి తిరిగి పడుకున్నాను.సమయం ఎంత గడిచిందో తెలియదు. చప్పున మెలకువ వచ్చింది. చాల చేరువలో ప్రకాష్. తన వైపుకి లాక్కుంటుంటే పక్కకి జరిగాను. అతను మరింత చేరువగా వస్తుంటే "నిద్రొస్తుంది " తిరిగి కనురెప్పలు మూసుకుపోతుంటే అన్నాను.

ప్రకాష్ నా నిద్రని ఏ మాత్రం పట్టించుకోకుండా బలవంతంగా ఆక్రమించుకుంటుంటే మనసు మండిపోయింది.

" ప్లీజ్ .... నిద్రోస్తుంది "

" నిద్రా .... నిద్రా .... ఎప్పుడూ ఇదే గోల " విసుక్కున్నారు. కాని నా మాటలు లక్ష్య పెట్టలేదు. తన పంతం నెరవేర్చుకున్నాడు.

దుఃఖం వచ్చేసింది. కళ్ళ వెంట నీళ్లు సుళ్లు తిరిగాయి.

గుండె నిండా ప్రవహించేది రక్తమే అయితే గుండెల్లోని ఈ అవ్యక్తవేదన ఏమిటి ?

ఆగని కన్నీళ్ళు......

ఆగకుండా జల జలా రాలి పడుతున్నాయి.

సవ్వడి లేని జలపాతపు ప్రవాహం బుగ్గలపై నుంచి ఎదలోయల్లో యింకిపోతున్నాయ్.

" స్వప్నా....... స్వప్నా.... ఏమిటిదంతా ఎందుకిలా బాధపడుతున్నావ్" -- ప్రకాష్ స్వరంలో ఆర్తికి తెల్లబోయాను.

" స్వప్నా పెళ్ళంటే ఎన్నెన్ని కలలు కన్నాను. నా స్నేహితులందరిలోకి నేను చాల అందమైనవాణ్ణి. బ్లాక్‌టీ షర్ట్ వేసుకొని నేను కాలేజ్‌కి వెళితే అంతా అనీల్‌కపూర్ వచ్చాడు అనేవారు. మా అన్నయ్యని చూశావుగా. నా కంటె కాస్త రంగు తక్కువే. అయినా మా వదినగారి రంగు చూడు బంగారం. నాకు అంతకంటే మంచిరంగు వున్న అమ్మాయి దొరికితే బాగుండుననుకున్నాను. కాని నా కోరిక తీరలేదు. నా స్నేహితులు భార్యలందరికంటే నా భార్య అందంగా వుండాలనుకున్నాను.నీ కంటే పొడవైన అమ్మాయిలు నా స్నేహితుల భార్యల్లో వున్నారు. సరే మనలో పెళ్ళికి ముందు ఒకరిని ఒకరు చూపించరు కదా. నేను చెప్పినవి ఇంట్లోవాళ్ళకి అర్థం కాలేదనుకుంటాను. నిన్ను సెలెక్ట్ చేశారు. అందంగా వున్నావని చెప్పారు. అందంగా వున్నావేమో కాని నాకు కావలసింది ఇంతకంటె అందమైన భార్య. ఇక నీ ప్రవర్తన నాకు ఏం అర్థం కావటం లేదు" అని ఆగి " వింటున్నావా " అని అడిగాడు.

" ఆc " అన్నాను.

"భార్య గురించి నేను ఎన్నో కలలు కన్నాను. ఉదయమే లేచి చక్కగా తలార స్నానం చేసి పూజ చేసొచ్చి, కాఫీ కలిపి ఆ కాఫీ కప్పుతో నా దగ్గరకి వచ్చి తడి ఆరని వెంట్రుకల్లో వున్న నీటి బిందువులని నా ముఖంపై విరజిల్లాలని ఆ చల్లదనానికి నేను మేలుకోవాలి. నేను వెళ్ళేవరకు నా వెనక వెనకే తిరుగుతు నా బట్టలు తీసి యిచ్చి, తలదువ్వి, కర్చీఫ్ అందించాలని, కొసరి కొసరి వడ్డించాలని, నేను హాస్పటల్‌కి వెళ్ళేటప్పుడు నేను కనిపించేంత వరకు చేయ్యి వూపుతు గేటు దగ్గర నిలబడాలని, నేను మధ్యాహ్నం యింటికి రాగానే నా చేతిలో వస్తువులన్ని తీసుకొని, నాకు భోజనం వడ్డించాలని, నేను తిరిగి హాస్పటల్‌కి వెళ్ళే వరకు నా వెంటవెంటే వుండాలని, తిరిగి సాయంత్రం నేను ఎప్పుడు వస్తానా అని నా కోసం కళ్ళు రెండు ద్వారానికి గుచ్చి గుచ్చి ఎదురుచూడాలని అనుకుంటాను. నువ్వేమో బయటకి వెళ్ళినవాడు తిరిగి యింటికి రాడా ఏంటనే తరహాలో నీపాటికి నువ్వు వో పుస్తకం పట్టుకొని వో మూల కూర్చుంటావ్ " --బాధ, నిరాశ నిండిన స్వరంతో ప్రకాష్ చెపుతోంటే ముందు బిత్తరపోయాను.

అతను చెప్పటం పూర్తవ్వగానే తెరలు తెరలుగా వస్తున్న నవ్వుని పెదవుల వెనకే పట్టి బంధించాను.ఏంటి ఇదంతా అతనిలో నిజంగా నిండివున్న భావుకత్వమా ?

ప్రకాష్ రొమాంటిక్కా .... సినిమాటిక్కా .......

ఆ రెండూ కాదు అని తరువాత రోజు మధ్యాహ్నం తెలిసింది.

స్టడీ రూమ్‌లో షల్ఫ్‌ల్లో కనిపిస్తున్న పుస్తకాలు చూస్తుంటే " ఇవన్ని ప్రకాష్ పుస్తకాలమ్మ " అన్నారు అన్నపూర్ణగారు.

" ఈ పుస్తకాలన్ని ఆయన చదివారా " అడిగాను.

" ఆc "

" చాల యిష్టమా"

" అవునమ్మ. ఆ రైటరే ప్రకాష్‌కి అభిమాన రచయిత "

" ఇవేనా ? ఇంకా ఏమైనా చదివారా " అడిగాను.


" లేదమ్మ. వాడు డాక్టరు కదా. అంత తీరిక వుండదు " అన్నారామె.

వ్యక్తి అభిరుచులని ఆ వ్యక్తికి వున్న స్నేహితులని చూసి చెప్పలేకపోవచ్చు. కాని ఇష్టమైన పుస్తకాలు ఖచ్చితంగా పట్టియిస్తాయి.

ప్రకాష్ అభిమాన రచయిత పుస్తకాలన్ని నేను చదవలేదు. ఒకటి రెండు చదివాను.నేల విడిచి సాము చేసే ఫిక్షనూ కాదు. మనిషి బలహీనతలని క్యాష్ చేసుకునే ప్రొవకేటివ్ సెక్స్ రచనలు కాదు. ఆడవాళ్ళ విధులు ధర్మాలు-సంస్కారం గురించి చాల చిన్న పరిధిలో ఆలోచించే రచయిత. ఆ రచయిత ప్రకాష్ అభిమాన రచయిత.

పాత్రివ్రత్యా ధర్మాలని అంతోయింతో యిష్టపడే మనసున్న ప్రకాష్ ఆలోచనలకి ఇంకాస్త బలాన్ని యిచ్చి అతని అభిప్రాయాలని మరింతగా పెంచి పోషించేలా వుంటాయి యితని రచనలు.

## హమ్మ...హమ్మ... 'సోనా' కలలివిలే!



"అది అరబిక్ కడలందం....విప్పారే తామరమే.... హమ్మ...హమ్మహమ్మ" అనుకుంటూ, నడకకే నర్తనలు నేర్పుకుంటూ, అలవోకగా కదిలే అలలు ...'బొంబాయి' చిత్రంలోని పాటలో నర్తించేసిన సోనాలి బింద్రీని 'బాలీవుడ్ బాంబ్‌షెల్' అని పిల్చేసుకుంటున్నారు. వరుసగా స్క్రీన్ పానసొనిక్, ఫిలిం ఫేర్ అవార్డులను గెలుచుకున్న సోనాలి పొడవైన సుందరాకారం వెండితెరకు వరం అని కొందరు, 'అదేం పేరు, ఎంతకాలం నిలిచేనులే ఈ సోనాలి 'హవా' అని మరికొందరు గుసగుసలు, రుసరుసలు ఆడుతున్నారు. కె.రవిశంకర్ 'ఆగ్' చిత్రంలోను, మహేష్‌భట్ 'సూరాజ్' చిత్రంలోను నటించిన ఈ 'మోడల్'తారకు అమితాబ్ నటన, మాధురీ నృత్యం, కాజోల్ కలుపుగోలు తనం ఇష్టమైన విషయాలట. షారూఖ్ ఖాన్‌తో కలసి ఇంగ్లీష్ బాబు, దేశీమేమ్ చిత్రాలలో నటిస్తున్న సోనాలి సినిమా రంగంలో అంచెలంచెలుగా ఎదిగిపోవాలని కలలుకంటోంది.

" మీరు పుస్తకాలు చదువుతారా " ఆంటీని అడిగాను.

"ఆ౦ "

" ఎవరివి "

" మాలతీ చందూర్, ద్వివేదుల విశాలక్ష్మి వీళ్ళంతా రాసినవి చదివాను " అన్నారు." ద్వివేదుల విశాలక్ష్మిగారు రాసిన వాటిల్లో మీకేది యిష్టం" అడిగాను.

" రేపటి వెలుగు " చప్పున అన్నారు.

'రేపటి వెలుగు ' నాలో నేనే అనుకుంటు బుక్స్ ర్యాక్ పక్కనున్న కిటికి కర్టెన్స్‌ని పక్కకి తొలగిస్తు " నేను చదువుకునే విషయం ఆలోచించారా " అడిగాను.

" అంకుల్‌కి చెప్పాను. చదివి యిప్పుడేం చెయ్యాలి. చదివింది చాలదా " అన్నారు అని ఆగి " పొద్దు గడవటం కష్టంగా వుంటే నీకు వంట రాదన్నవుగా నేర్పిస్తాను నేర్చుకో. కొత్త కొత్త వంటలు చేస్తుంటే టైమే తెలియదు. అనంతకి అన్నిరకాల కుట్లు తెలుసు. అవి నేర్చుకో. అనంత, ఆదిలక్ష్మి వచ్చిపోతుంటారు. మనమూ వెళ్ళొచ్చు. టి.వి. వుంది. వి.సి.పి. వుంది. రోజు సినిమాలు చూడొచ్చు . ఆషాడంలో మీ యింటికి వెళతావు. శ్రావణంలో నోముల సందడి. వోసారి పెద్దబ్బాయి యింటికి వెళ్ళొద్దాం . దసరా, దీపావళి, కార్తీకమాసపు పూజలు చూస్తుండగానే రోజులు గడిచిపోతాయి. వచ్చే యేడాది ఈ పాటికి వో పిల్లో పిల్లాడో పుడితే యింక తల అటు ఇటు తిప్పే వీలులేనంత కాలక్షేపం. ఇంకెక్కడ చదువుతావు.అసలు నీకు చదువు విషయమే గుర్తురాదు " అన్నారు ఆంటీ.

స్త్రీ జీవితాన్ని ఎంత విపులంగా చెప్పేశారు.

ఇంతేనా జీవితం..ఎవరి జీవితం ఎలా వున్నా నాకు ఇటువంటి జీవితం వద్దు. చదువుకునే విషయం ప్రకాష్ దగ్గర ప్రస్థావించాలనుకున్నాను.

ఆ రాత్రి భోజనాలు అయ్యాక ప్రకాష్ గదిలో కూర్చుని టి.వి. చూస్తున్నాడు . రోజు ఆంటి వెనకే తిరిగే నేను తొమ్మిదిన్నరకల్లా గదిలోకి వచ్చాను. రావటం అయితే వచ్చాను కాని అతనిని ఎలా పలకరించాలో తెలియలేదు. భార్యపట్ల అతనికి మనసులో వున్న విషయాలన్ని చెప్పిన తరువాత నేను మరింత బిగుసుకుపోయాను.

సహజంగా ఒకరిపై ఒకరికి కలగాల్సిన భావాలని ప్రకాష్ ప్రీఆక్యుపైడ్‌గా మనసులో ఏర్పర్చుకోవటం వల్ల స్వభావసిద్ధంగా నేనేంటో అతనికి తెలియటం లేదు.

పెళ్ళి అనే ఆలోచనే లేకపోవటంతో పెళ్ళితో నన్ను అల్లుకుపోతున్న ప్రతీది నాకు అయిష్టంగానే అనిపిస్తున్నాయి.

ప్రకాష్ కూర్చున్న సోఫా పక్కనున్న పడకకుర్చీలో కూర్చుంటు " నాకు చదువుకోవాలని వుంది " అన్నాను.

పిడుగుపాటు తిన్న వ్యక్తిలా మిడిగుడ్లు వేసుకొని నన్నే చూస్తుండిపోయాడు ప్రకాష్.

అతను నా మాటకు జవాబు చెప్పకపోవడంతో తిరిగి నేనే మాట్లాడాను.

" నాకు చదువుకోవాలని వుంది. నేను అసలు యం.బి.బి.యస్. చదవాలనుకున్నాను. మా యింట్లో ఎవ్వరూ యిష్టపడలేదు. ఇంతలో పెళ్ళి నిశ్చయం అయింది. ఈ వూర్లో కాలేజ్ వుందిగా జాయిన్ అవుతాను " అన్నాను.

ప్రకాష్ కొద్దిసేపు ఏం మాట్లాడలేదు.

" నువ్వు యిలా ప్రతి విషయానికి పంతం పడితే ఎలా ? నీ పంతం నీదే కాని ఇంటి పరువు ప్రతిష్ట గురించి ఆలోచించవేం. ఆడవాళ్ళు ఈ రోజు చాల పెద్ద చదువులు చదువుతున్నారు.ఉద్యోగాలు చేస్తున్నారు. సమానహక్కులు కోరుకుంటున్నారు.అవి అన్ని ఎవరికి అవసరం. డబ్బు లేనివాళ్ళకి, కట్నాలు యివ్వలేక పెళ్ళిళ్ళు కాని ఆడపిల్లలకి .నీకేం లోటు. అందం - ఆస్తి వుంది. పెళ్ళి అయింది. నేనూ సంపాదిస్తున్నాను. సొంత యిల్లు, బోల్డన్ని నగలు, చీరలు వున్నాయి. బయటపనులతో అలసిపోయి ఇంటికి వచ్చే మగవానిని సేదతీర్చే అపురూప హృదయం స్త్రీకి వుంది. భర్తకి ఏంకావాలో చూడలేని మీరు చదువులు చదివి లోకాన్ని వుద్ధరించాలనుకోవటం చూస్తుంటే జాలేస్తుంది. మీరు రోడ్డు మీద నడిచి వెళుతుంటే పైసాకి కొరకాని వెధవ కూడా మిమ్మల్ని కామెంట్ చేస్తుంటాడు. ఎందుకలా మీ పరువు మీరే తీసుకుంటున్నారో అర్థం కాదు. మిగిలినవాళ్ళ విషయాలు వదిలేయ్ నీ విషయం చెప్పు. నీకేం తక్కువయింది. ఎందుకలా ప్రతి విషయానికి పంతం పడతావ్ ? వీధిన పోతానంటావ్. మా అక్కయ్యలని, వదినగారిని చూడు ఎంత కుదురుగా సంసారాలు చేసుకుంటున్నారో. అలా సంసారపక్షంగా వుండాలి కాని బజారున పడతానంటావేం" అన్నాడు.

ఆడవాళ్ళ స్వేచ్ఛకి కొదవేముంది.చదువుకుంటున్నారు, వూళ్ళు ఏలుతున్నారు అనే వాళ్ళు ప్రకాష్ మాటలు వింటే ఏమంటారో ?

చాలమంది ఆడపిల్లలు చదువుకుంటున్నారు. అందర్లానే నేను చదువుకోవాలనుకుంటుంటే అటు తల్లిగారింట, ఇటు అత్తగారింట ఎవ్వరూ వొప్పుకోవటం లేదు.

'నేనేం చెయ్యాలి ' ఆలోచిస్తు వున్నచోటనే వెనక్కి వాలాను. అలా ఎంతసేపు వున్నానో నాకే తెలియదు. ప్రకాష్ టి.వి. ఆఫ్ చేసి నా దగ్గరికి వచ్చి ఆప్యాయంగా దగ్గరకి తీసుకొని " ఎందుకలా లేనిపోని ఆలోచనలతో బుర్ర పాడు చేసుకంటావ్ " అన్నాడు

అతను శారీరకంగా నా పట్ల చూపిస్తున్న అభిమానాన్ని క్యాష్ చేసుకోలేక అప్పుడు మాత్రం చదువుకుంటానని అడగలేకపోయాను. ముఖం పక్కకి తిప్పుకొన్నాను నా కంటనీరు తనకి కనిపించకూడదని.



××× ××× ×××

నెల రోజలు గడిచాయి. మరో దారిలేని నేను ఖైదీలు జైలు జీవితానికి అలవాటుపడినట్టు ఆ యింటికి మెల్లమెల్లగా అలవాటుపడిపోతున్నాను.

లోలోపల మెల్లమెల్లగా పేరుకుంటున్న అసంతృప్తి, నిరాశ, బాధ ఎవ్వరికి కనిపించనివి. చూడలేనివి.

మధ్యహ్నాం తీరిగ్గా చెల్లాచెదురుగా వార్డ్‌రోబ్‌లో వున్న బట్టలని సర్దుతున్నాను. ప్రకాష్ పనివుందని మద్రాస్ వెళ్ళాడు. వరాలు గదిలోకి వచ్చి ఆంటి పిలుస్తున్నారని చెప్పింది. ఆ బట్టలని అలానే వదిలేసి ఆంటి దగ్గరకి వెళ్ళాను.

వడలిపోయిన ముఖంతో వున్న ఆంటిని చూస్తే ఏమయిందోననుకుంటూ

"ఏంటాంటీ " అడిగాను.

" తల బద్దలైపోతొందమ్మా. భరించలేకుండా వున్నాను. కాస్త డాక్టర్‌ని పిలుస్తావా " అన్నారు.

నాకే డాక్టర్ తెలియదుగా .

" వైదేహీగారిని పిలవమంటారా, టెలిఫోన్ నెంబర్ ఏమైనా వుందా " అడిగాను.

" ఏమోనమ్మా. ఎప్పుడూ మీ అంకులో, ప్రకాషో ఈ విషయాలన్ని చూసుకునేవారు. నాకే నెంబర్లు తెలియవమ్మా " అన్నారామె.

టెలిఫోన్ డైరెక్టరీలో వెతికితే ఆమె పేరు మీద ఏ నెంబరూ దొరకలేదు.ఆఖరికి హస్పటల్‌నెంబర్ చూసి కాల్ చేసి వాళ్ళ దగ్గరనుండి వైదేహీ నెంబర్ తీసుకొని కాల్ చేసి విషయం చెప్పాను.

పది నిమిషాలలో తనే కారు డ్రైవ్ చేసుకొని వచ్చి ఆంటిని చూసి న్యూరాలజిస్ట్‌కి కాల్ చేసింది. అతను పేషంట్‌ని చూసి మందులు, టెస్ట్‌లు రాసిచ్చారు.

డ్రైవర్ వెళ్ళి మందులు తీసుకొచ్చాడు.

"వెంటనే ఈ టెస్ట్‌లన్ని చేయించండి " అన్నారు వైదేహీ.

"ఎక్కడ చేయించాలి " అడిగాను.

వైదేహీ వో క్షణం నా వేపు పరిశీలనగా చూసి "మీకు ఈ వూర్లో ఏం తెలుసు" అడిగింది.

" ఏం తెలియవు "

"విజయా డయాగ్నొస్టిక్ సెంటర్ అని మా హాస్పటల్ ఎదురుగా వుంటుంది.డ్రైవర్ని తీసుకొని వెళ్ళండి " అంది వైదేహి.

కాఫీ చేసి తీసుకొచ్చి యిచ్చింది వరాలు .

వైదేహీ కాఫీతాగి వెళ్ళిపోయింది.

ఆంటీని తీసుకొని టెస్ట్‌లు చేయించటానికి వెళ్ళాను. టెస్ట్‌లు పూర్తి అయ్యాక యింటికి వచ్చాను.

ఆ రాత్రి ఆంటి గదిలోనే పడుకున్నాను. నిద్రరావటం లేదు. ప్రతి పనికి మగవాళ్ళ మీదే ఆధారపడటం, వొంటరిగా ఏ పనైనా చేయటం రాకపోవటం ఎంత పరాధీనత. తనలాంటి అమ్మాయే వైదేహీ అన్ని ఏర్పాట్లు ఎంత చకచకా చేసింది. ఆలోచనలతో ఎప్పుడో నిద్రపట్టింది.

మర్నాడు ఆంటికి బాగులేదని తెలిసి అనంత, ఆదిలక్ష్మి వచ్చారు.

ఇల్లంతా హడావిడి. అన్నపూర్ణగారి రిపోర్ట్స్ వచ్చాయి

" హైదరాబాద్‌లో న్యూరాలజిస్ట్ రాఘవరావుగారికి చూపించటం మంచిదంట. డాక్టర్‌గారు చెప్పారు" అన్నారు వైదేహి.

" హైదరాబాదా.. .నాన్నగారు, అన్నయ్యా రేపు వస్తారు. వాళ్ళకి చెపుతాం " అంది అనంత.

ప్రకాష్‌రాగానే విషయం చెప్పారు అనంత, ఆదిలక్ష్మి. ప్రకాష్ వైదేహీకి కాల్ చేసి మాట్లాడాడు. ఫోన్ పెట్టేసేసరికి అతని ముఖం వాడిపోయింది.

అప్పుడే అంకుల్ వూరు నుంచి వచ్చారు.తండ్రిని గదిలోకి తీసుకు వెళ్ళి మాట్లాడి బయటకి వచ్చాడు. వో అరగంట తర్వాత ప్రకాష్, అంకుల్, అనంత, ఆదిలక్ష్మి గదిలో చేరారు. నేను ఆంటి పక్కనే వున్నాను.

" నాకు వీసా వచ్చింది " అన్నాడు ప్రకాష్.

" అమెరికాకా " ఆత్రంగా అడిగింది అనంత.

" ఆ౦ "

" బ్రతికించావ్. మా ఆడపడుచుకి తన తమ్ముడు కెనడాలో వున్నాడని మహాగొప్ప. ఇప్పుడు నువ్వు అమెరికా వెళుతున్నావంటే ముఖం మాడిపోతుందనుకో " అంది అనంత.

ప్రకాష్‌కి అమెరికా వెళ్ళే వుద్దేశ్యం వుందా ? ఇదేంటి నాతో ఎప్పుడు మాట మాత్రమేనా అనలేదు.

" అమ్మని హైదరాబాద్ తీసుకువెళ్ళాలి. నేను, నాన్నగారు వెళతాం.మీ యిద్దరిలో ఎవరొస్తారు " అడిగాడు ప్రకాష్ అన[illegible] ఆదిలక్ష్మిలని.

ఇద్దరూ వుత్సాహంగా వస్తామన్నారు.

నాకు, అపర్ణకి తోడుగా ఆంటి దూరపుబంధువు సుందరమ్మని వుంచారు.సుందరమ్మగారికి అరవై ఏళ్ళుంటాయి. ఆమె ముగ్గురు కొడుకులు అమెరికాలో సెటిలయ్యారు. మూడేళ్ళనాడు భర్తపోవటంతో ఆమె వొంటరిగానే వుంటున్నారు.

ప్రకాష్ అమెరికాకి ఎందుకు వెళుతున్నాడో అడగాలనిపించింది. చుట్టూ మనుష్యులు, రాని వంట, అదో చిరాకు. వరాలు తోడుతో ఏదో అలఅలా వంట అయిందనిపించాను.

నేను చేసిన వంట తింటు తింటు వాళ్ళంతా వేసిన జోక్స్ నిజం చెప్పొద్దూ వంటపై మరింత విసుగుని కలిగించాయి. ప్రకాష్ అమెరికా ప్రయాణం గురించి నేను అడగటం ఏంటి ? తనంత తాను చెప్పాలి కదా అనిపించిందో క్షణం. ఆ రాత్రి ప్రకాష్‌ని నేనేం అడగలేదు.

మర్నాడు అంతా హైదరాబాద్ వెళ్ళిపోయారు. ఇంట్లో నేను, అపర్ణ, సుందరమ్మగారు వున్నాం. వరండాలో డ్రైవర్ పడుకున్నాడు. గేటు దగ్గర వాచ్‌మేన్ వున్నాడు.

హైదరాబాద్ నుంచి ప్రకాష్, ఆదిలక్ష్మి, అనంత తిరిగి వ

చ్చారు. ఆంటీ, అంకుల్ రాలేదు.

"ఆంటి ఎలా వున్నారు? డాక్టర్లు ఏమన్నారు" ప్రకాష్‌ని అడిగాను.

"అమ్మని ఇంకా కొన్నాళ్ళు అక్కడే వుంచమన్నారు" సరిగ్గా జవాబు చెప్పకుండా నన్ను దగ్గరకి తీసుకుంటుంటే చెప్పరాని చికాకు వేసింది. 'ఏమిటీ మనిషి' అనుకుంటు "అసలు ఆంటీకి ఏమయింది? అక్కడ ఎన్నాళ్లుండాలి? మీరు అమెరికా వెళుతున్నారా? ఎందుకు? నేను ఎక్కడుండాలి?" అడిగాను.

అన్ని విని ఏం జవాబు చెప్పకుండా తిరిగి దగ్గరకి లాక్కుంటుంటే "జవాబు చెప్పరేం" అడిగాను.

"నా దగ్గర నుంచి జవాబులు రావు. జవాబులు ఆశించి ప్రశ్నలు వేయకు" అన్నాడు చికాకుగా.

"ఏం ఎందుకు రావు"

"ఎందుకు చెప్పాలి"

"ఎందుకు చెప్పకూడదు"

" ఏంటి ఇందాకట్నుంచి చూస్తున్నాను. మాటకిమాటా చెపుతున్నావ్. ఊరు వెళ్లి వచ్చాను. ఇన్నాళ్ళు దూరంగా వున్నాను. నాకెంత టెన్షన్ వుంటుందో ఆలోచించవేం" అంటు దగ్గరగా గుంజుకుని మంచంకి నొక్కి పట్టాడు. అతని నుంచి తప్పించుకోవటం నావల్ల కాలేదు. మనసు అంగీకరించని శారీరక కలయిక ఎంత బాధాకరమో ! ఏడవటానికి కూడా నోరు పెగలలేదు. ఎవరితోనూ చెప్పుకొటానకి లేదు.

భర్త కదా! వాడి ఇష్టం అంటారు.

మరోసారి మనసుని, శరీరాన్ని నిస్తేజం ఆవరించింది.

xxx xxx xxx

ఆరోజు మధ్యాహ్నం అంకుల్ గదిలో ప్రకాష్, అనంత, ఆదిలక్ష్మి ఊరి నుంచి వచ్చిన ప్రభాకర్ సమావేశం అయ్యారు.

ఆగదిలోకి రమ్మని నన్నెవరూ పిలవలేదు. కాఫీలు గదిలోకి తీసుకువెళ్లిన సుందరమ్మగారు ఎవ్వరూ అడగకపోయినా ఆ సమావేశంలో కూర్చుండి పోయారు.

ఆంటి ఇంకా కొన్నాళ్లు ఆసుపత్రిలో వుండాలి. ఆంటీని చూసుకోడానికి అక్కడ మనుష్యులు కావాలి.

ఆంటి దగ్గర ఎవరు వుండాలి?

ప్రకాష్ అమెరికా వెళ్ళాలి- అతనికి కుదరదు.

ప్రభాకర్ చేపల చెఱువులు, పొలం చూసుకోవాలి- అతనికీ వీలుకాదు.

ఆదిలక్ష్మి, అనంత ఇంటిని, పిల్లల్ని, భర్తని చూసుకోవాలి- వాళ్ళకీ కుదరదు.

ప్రభాకర్ భార్య విజయకీ పిల్లలు- ఇల్లు-భర్త వున్నారుగా- ఆమెకీ వీలుకాదు.

పిల్లలు లేదు. భర్త అమెరికా వెళుతున్నాడు. ఇల్లూ లేదు- కాబట్టి నన్ను ఆంటీకి తోడుగా వుంచాలని నిర్ణయించేశారు. నాకు తోడుగా సుందరమ్మగారు.

ఆంటీకి ఆరోగ్యం బాగులేకపోతే ఆమెతో ఆసుపత్రిలో వుండటానికి అభ్యంతరం ఏం లేదు. కానీ నాతో మాటమాత్రమేనా అ[illegible]కుండా నేను ఆంటి దగ్గర వుండాలని ప్రకాష్ నిర్ణయించేయ[illegible]ం బాధగా అనిపించింది.

ఆ రోజు సామంత్రం వంటింట్లో రాత్రి ప్రయత్నాలలో వుండగా ప్రకాష్ నన్ను పిలిచి ప్రయాణానికి అన్నా సర్దుకోమన్నాడు.

ఉదయం అతను చేసిన శారీరక అత్యాచారానికీ మనసు మండుతూ వుంది. పైగా మధ్యాహ్నం తనే నా భవిష్యత్ ప్రయాణాన్ని నిర్ణయించటం మరింత భగభగలాడుతుందేమో మనసు " అక్కడ ఎన్నాళ్ళుండాలి" పదునుగా అడిగాను.

"ఎక్కడ"

"హైదరాబాద్‌లో"

"ఏం"

" ఉండేదాన్ని నేను. నాకు ఇష్టమో కాదో అడక్కుండా నన్ను పంపిచాలని నిర్ణయించేశారు. కనీసం ఎన్నాళ్లు ఉండాల్సింవస్తుందో తెలుసుకోవాలనుకుంటున్నాను" అన్నాను.

"ఎన్నాళ్ళయినా నీకొచ్చే నష్టం ఏముంది?"

"అంటే"

" నేను అమెరికా వెళ్లిపోతున్నాను. నువ్విక్కడవున్నా అమ్మ దగ్గర హైదరాబాద్‌లో వున్నా వొక్కటేగా"గొప్ప సత్యం చెపుతున్నట్టు అన్నాడు.

"అమెరికా నుంచి తిరిగి ఎప్పుడొస్తారు"

"తెలియదు"

"నేనూ"

"ఎక్కడికి? అమెరికా!"

"ఆc"

"వీసా రాదు"

"ఏం"

"నీకేం పెద్ద డిగ్రీలున్నాయి. ఇంగ్లీషులో తడుముకోకుండా మాట్లాడగలవా" అన్నాడు.

"అమెరికా వెళ్లాలనే ఆలోచన మీకు చాల రోజుల నుంచి వుందా"

"ఆc"

"అటువంటప్పుడు నన్నెందుకు పెళ్ళి చేసుకున్నారు" కోపంగా అడిగేశాను.

"ఏంటి నీగోల? అమెరికా అంటే మీ ఊరి పక్కనున్న కొంతమూరు కాదు. వీసా నాకు దొరకటమే కష్టం అయింది. నే వెళ్ళేదే చదువుకోడానికి. నీసంతమోహంతో ఇంక అమెరికాలో తిరగాలా? వెధవ ప్రశ్నలు ఆపి ప్రయాణానికి సర్దుకో" అన్నాడు.

నోట మాట రాలేదు.



కాసేపటికి తేరుకుంటూ "మా యింటికి వెళ్లిపోతాను. ఇక్కడ వుండను" అన్నాను.

"మీ యింటికా? ఎందుకు"

" చదువుకుంటాను"

"ఇప్పుడేం చదువు పెళ్లయ్యాక"

"మీరు చదువుకోడానికేగా వెళుతుంది"

"మతుండే మాట్లాడుతున్నావా? పెళ్లయింది. ఇంక నీ యిల్లేంటి అది. సర్దుకో" చికాకుగా అంటూ బయటకి వెళ్లిపోయాడు.

తనకి పెళ్లి అయినా చదువుకోవచ్చు. అదీ అమెరికా వెళ్లి. నేను మాత్రం చదువుకోకూడదు. అసలు చదువుకొన్న అమ్మాయిని పెళ్లి చేసుకోకూడదనే ఆలోచన నాకు తెలిసిన మా యింటి మగవాళ్లందరి నరనరాల్లో పాతుకుపోయిందెందుకో. చదువుకుని ఉద్యోగాలు చేస్తాం అనే స్త్రీలంటే ఎంత చిన్న చూపో.

'కాఫీ కావాలి' అంటూ అనంత వచ్చి అడిగే వరకు గుమ్మం దగ్గరే బొమ్మలా నిలబడిపోయాను.

ఆంటి ఎంతో మంచిది. అటువంటి ఆంటికి ఆరోగ్యం బాగులేనప్పుడు వెళ్లనని పంతం పట్టటం ఏంటి? ప్రకాష్‌పై చికాకు వుంటే ఆ విషయం ఆంటికి బాగు అయ్యాక చూసుకోవచ్చు.

బట్టలు, పుస్తకాలు, క్యాసెట్స్ రెండు సూట్‌కేసుల్లో సర్దుకున్నాను.

రాత్రి ప్రకాష్‌తో అన్ని విషయాలు వివరంగా మాట్లాడాలి.

పెళ్లి కోసమని చదువు మానిపించి పెళ్లి చేశారు. ఈ పెద్దమనిషి ఇప్పుడు నన్ను అత్తగారి ఇంటిలో వదిలి విదేశాలు పోతాడంట. ఇక్కడ నేను ఇంటిల్లిపాదికి సేవలు చెయ్యాలా? నా వల్లకాదు. రానీ. ప్రకాష్‌తో అన్నీ వివరంగా మాట్లాడతాను - మంచంపై అడ్డంగా పడుకొని ఆలోచిస్తూ ఆలోచిస్తూ నిద్రలోకి జారుకొన్నాను.

మెలకువ వచ్చి చూసేసరికి ఒంటి గంట అవుతోంది. అప్పటికి ప్రకాష్ రాలేదు. రెండింటికి వచ్చి నిండా ముసుగుపెట్టి నిద్రపోయాడు.

** ** **

తెలతెలవాంతుండగా కారులో హైదరాబాద్ ప్రయాణం. నేను, సుందరమ్మగారు కారు వెనక సీట్లో కూర్చున్నాం. డ్రైవర్ కారు స్టార్ట్ చేసేడప్పుడు "ఒక్కసారి ఆగు" అని ప్రకాష్‌ని దగ్గరకి పిలిచాను. దగ్గరకి వచ్చాడు.

"స్టేట్స్ వెళ్ళేముందు హైదరాబాద్ వస్తారా"

"ఆc"

"మీతో మాట్లాడాలి. కాస్త టైం ఇవ్వండక్కడ"

"ఆc సరే సరే బయలు దేరండి" అన్నాడు ప్రకాష్

"నేనా హైదరాబాద్‌లో వుండను"

"ముందు బయలుదేరండి"అంటూ నాకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు.

కారు ఊరి వీధులన్నీ మెల్లగా దాటి హైవేపై వేగాన్ని అందుకుంది. రెండుమూడు చోట్ల ఆపి కాఫీ, టిఫిన్ కానిచ్చారు డ్రైవర్, సుందరమ్మగారు.

నాకు ఏం తినాలనిపించలేదు. కాఫీ తాగాను.

కారు హైదరాబాదు చేరుకునే సరికి నగరం సాయంత్రపు ఉత్సాహంతో వుంది.

లిఫ్ట్ వైపు నడిచాం. ఐదోఫ్లోర్‌లో లిఫ్ట్ ఆగింది. డోర్ తెరచుకొంది. ముగ్గురం బయటకి వచ్చాం. వాచ్‌మెన్ వో యింటి తలుపు దగ్గర నిలబడి కాలింగ్ బెల్ నొక్కాడు తలుపు తెరచుకుంది.

"ఊరి నుంచి వచ్చారు"వాచ్‌మెన్ హిందీలో చెప్పాడు.

'రండి' అన్నట్టు అతను దారికి అడ్డం తప్పుకున్నాడు

హాల్లోకి వచ్చాం.

ఆహ్లాదకరమైన పరిమళపు పలకరింత.

లేత గులాబిరంగు సోఫాసెట్టు. రోజ్‌వుడ్ గుండ్రని డైనింగ్ టేబిల్ పల్చని విద్యుద్దీపాల కాంతి.

సుందరమ్మగారు 'అమ్మయ్యా' అంటూ సోఫాలో కూర్చుండిపోయారు. ఆ అబ్బాయి నవ్వుతూ " మంచినీళ్ల కావాలా" అడిగాడు.

" ఆc" అన్నారామె. ఫ్రిజ్‌లోంచి నీళ్లు తీసి ఇచ్చాడు.

సుందరమ్మగారు గాలికి ముఖం వాచిపోయినట్టు ఫ్యాన్ హైస్పీడ్‌లో పెట్టుకొని కళ్లు మూసుకొని సోఫాలో వాలిపోయారు.

డ్రైవర్ కెనకే ఆ గదిలోకి వెళ్లటమో మానటమో తెలీక వున్న చోటే కూర్చుండిపోయాను. డ్రైవర్ సామాను పెట్టి వెళ్లిపోయాడు.

"మీరు ఆ గది వాడుకోవచ్చు " అన్నాడతను.

ఆ గది గుమ్మం దాటి లోపలికి వెళ్లబోతుంటే " మిసెస్ ప్రకాష్ కాఫీ, టీ ఏమైనా తీసుకుంటారా " వినిపించాయి అతని మాటలు.

చప్పున వెనక్కి తిరిగి " స్వప్న సుధ " అన్నాను.

" ఓ ఐ.సీ " అంతవరకు అతని చూపుల్లోలేని కుతుహలం కళ్లలో తుళుక్కుమంది.

చూపులు ఇబ్బందిగా అనిపించి తలతిప్పాను.

" ఐ యామ్ అనంత్ "

అతన్ని ఇమిటేట్ చేస్తు చప్పున " ఓ ఐ.సీ " అనేసాను. తెల్లబోయినట్టు చూసి చిన్నగా నవ్వేసాడు. గదిలోకి వెళ్లాను.

డబల్‌కాట్ తప్పా ఆ గదిలో మరే వస్తువులు లేవు. సూట్‌కేస్ తెరచి బట్టలు తీసుకొని బాత్రూమ్‌లోకి వెళ్లాను. డ్రెసింగ్ మిర్రర్. పక్కనే స్టాండ్‌లో పౌడర్. దువ్వెన, పేస్ట్, షాంపు, హేర్ ఆయిల్ వున్నాయి.

స్నానం చేసి గదిలోకి వచ్చి చీర కట్టుకొని పల్చగా పౌడర్ రాసుకొని మెరూన్‌కలర్ స్టిక్కర్ నుదిటిన అంటించుకొని మంచంపై కూర్చుంటుండగా సుందరమ్మగారు గదిలోకి వచ్చి

"ఉదయం నుంచి ఏం తినలేదు. ముందు కాస్త ఏమైనా తినమ్మా" అన్నారు మంచంపై అడ్డంగా వాలిపోతూ.

'మీకు ఆకలి వేస్తుందా"

"ఆc"

"ఎవరిని అడగాలి" అడిగాను

"అనంత్‌ని అడుగు. ఇంకెవరూ లేరింట్లో"అన్నారామె.

అనంత్‌నా? ఏమని? మాకు ఆకలేస్తుంది. కాస్త ఏమైనా పెడతారా అని అడగాలా?

'వంటిల్లు ఎక్కడ' అని అడగాలా?

ఉదయం నుంచి ఏం తినలేదేమో నాకు ఆకలి ఎక్కువై కడుపులో వికారంగా వుంది.

నాలో నేనే తర్జనభర్జనతో గది దాటకముందే ట్రేతో గదిలోకి వచ్చాడు అనంత్.

గోడకి వున్న ఓ బోల్టు తీయగానే గోడకి అమర్చిన బల్లవాలింది. దాని మీద ట్రే పెట్టాడు. ఆ బల్లని భోజనాలకి రాసుకోడానికి కూడ ఉపయోగించుకోవచ్చు.

శాండ్‌విచ్చెస్, కాఫీ వున్నాయి ట్రేలో. సుందరమ్మగారికి బ్రెడ్‌ని చూస్తునే జ్వరం తగిలినంత వికారంగా ముఖం చిటపటలాడించారు.

కాఫీ తాగి"వంటగది వుందేమో చూసి వస్తానమ్మా" అంటూ ఆమె బయటకి వెళ్లారు.

ఒక శాండ్‌విచ్చే తిని కాఫీ తాగుతుంటే సుందరమ్మగారు లోపలికి వచ్చారు.

"స్నానం చేసి వంట సంగతి నేను చూస్తాను. వంటింట్లో అన్నీ వున్నాయి. అరగంటలో వంట చేసేస్తాను ఆంటీని చూడ్డానికి వెళతావా"అడిగారు.

"ఆc ఇప్పుడే వెళతాను"

"నువ్వు వెళ్ళి వచ్చేలోగా వంట చేసేస్తాను" అన్నారామె.

"ఆసుపత్రికి ఎలా వెళ్లాలి"

"అనంత్ వున్నాడుగా"

"ఆయనకి ఏమైనా పనివుందేమో. డ్రైవర్ వున్నాడుగా" అన్నాను."డ్రైవరా? చుట్టాలున్నారంట. ఏమైనాపని వుందామ్మా అని అడిగాడు. ప్రయాణపు బడలిక కదా. రెస్ట్ తీసుకోమన్నాను. చుట్టాలు వున్నారంట. వాళ్ల దగ్గరకి వెళతానన్నాడు. కారు తాళాలు ఇచ్చెళ్లాడు. అనంత్‌ని నే అడుగుతానుండు" నా సమాధానం కోసం ఎదురుచూడకుండా చకచకా గదిలోంచి వెళ్లిపోయారు.

'నన్ను అడక్కుండా డ్రైవర్ని పంపిచెయ్యటం ఏంటో, సొంతపెత్తనం. ఇప్పుడా అనంత్‌తో వెళ్లాలి కదా. అతనికేం పనులున్నాయో'అనుకుంటుంటే సంఉదరమ్మగారు వచ్చి " అనంత్‌కి పనేం లేదంట తీసుకు వెళతానన్నాడు" చెప్పారు.

నేను హాల్లోకి వచ్చాను. అనంత్ రెడీగా వున్నాడు. ఇద్దరం బయటకి వచ్చాం. లిఫ్ట్‌లోకి వెళ్లాం. లిఫ్ట్‌ని ఎలా ఆపరేట్ చేస్తు



న్నారో పరీక్షగా చూశాను. కిందకి వచ్చాం. అతను కవాసాకి తీసి ఆగి నావైపు చూసి తిరిగి అక్కడే పెట్టి మేమొచ్చిన కారువైపు వెళ్లాడు. డ్రైవింగ్ సీట్‌లో కూర్చుని ఫ్రంట్‌డోర్ తెరిచాడు. కూర్చున్నాను.కారు రద్దీ రోడ్ల వెంట మినిమమ్ స్పీదులో వెళుతోంది.

కారు హాస్పటల్ ఆవరణలో ఆగింది. పెద్ద భవనం. కారులోంచి దిగిదిగగానే బంజారాపవనమొక్కటి పలకరించింది. ఆ పలకరింపు వేగానికి పరవశంతో ఎగిరిపోతోన్న పయటని, చీరకుచ్చిళ్ళని చేతులతో మందలిస్తూ అనంత్ వెంట ఆసుపత్రిలోకి అడుగుపెట్టాను.

ఫినాయిల్ కంపు, మందుసీసాల వెగటు వాసనా, వెలసిపోయిన గోడలు, కడుపులో దేవినట్టుండే హాస్పటల్‌కి ఈ ఆసుపత్రికి కొన్ని లక్షల తేడా వుంది.

లేత పరిమళం నిండిన చల్లనిగాలి, తెల్లని వెలుతురు మిలమిలా మెరుస్తున్న నేల గోడలు. అక్కడక్కడా ఆర్టిస్టిక్‌గా అమర్చిన పూలకుండీలు. పచ్చని చెట్లు. అందమైన అరిస్ట్రోకాటిక్ ఆహ్లాదం నిండిన ఆ వాతావరణంలో డబ్బుంటే జబ్బులు ఇట్టే మాయమవుతాయనిపించింది.

పేషెంట్స్‌ని చూడ్డానికి వచ్చిన విజిటర్స్ రకరకాల రంగురంగు దుస్తుల్లో పేరంటానికి వచ్చినట్టు మెరిసిపోతున్నారు. చెరగని చిరునవ్వుతో సేవలని అందించే రిసెప్షనిస్టులు, గెస్ట్ రిలేషన్ ఆఫీసర్స్, సిస్టర్స్, డైటీషియన్స్, వార్డ్‌బోయిస్, డాక్టర్స్, విజిటర్స్‌ని అలో చేసే టైం అంట. హాస్పిటల్ అంతా సందడిగా వుంది. లిఫ్ట్ ఆ సమయంలో వుపయోగించరంట. పైకి మెట్లు లేని నున్నటి నేలపై పైకి నడిచి వెళ్లాం.

ఆంటీ వున్న గదిని చూపించి "వెళ్లండి" అన్నాడు అనంత్ లోపలికి వెళ్లాను.

ఆంటీ నిద్రలో వున్నారు.

ఆంటి ముఖంలో నీరసం స్పష్టంగా కనిపిస్తోంది. చాల దిగులుగా అనిపించింది. పక్కనే ఆంటికి దూరపు బంధువు సుబ్బమ్మగారు కూర్చుని వున్నారు. ఆమె పిల్లలు హైదరాబాద్‌లో స్థిరపడటంతో ఆమే ఇక్కడికి వూరు వదిలి వచ్చేశారు.

"అంకుల్ ఏరి"

"ఊర్లో పనుందంట. ఉదయం బయలుదేరివెళ్లారు" చెప్పారు సుబ్బమ్మ

"మందులు కదా. ఎప్పుడూ మగతగానే వుంటున్నారు" అన్నారామె.

ఆంటీని డిస్ట్రబ్ చేయటం ఇష్టం లేక రేపు ఉదయం వస్తానని సుబ్బమ్మరారికి చెప్పి అనంత్ దగ్గరకి వచ్చాను.

కారులో కూర్చుని ఇంటికి వచ్చేవరకు అనంత్ ఏం మాట్లాడలేదు. స్కూల్లో, కాలేజ్‌లో అదేపనిగా మాట్లాడే నాకు ప్రకాష్, అతని చుట్టూ మనుష్యులు అంతా ఎప్పుడు నాకూ వాళ్లకి మధ్య నిశ్శబ్దాన్ని పాటించటం చాల చికాకుగా వుంటుంది. వీల్లు ఎందుకు ఎప్పుడూ తమకి నాకూ మధ్య మౌనరేఖని గీసి వో సరిహద్దుని ఖచ్చింతంగా ఎందుకు పాటిస్తున్నారో అర్థమే కాదు.

కారు అపార్ట్‌మెంట్ బేస్‌మెంట్‌లో పార్క్

---

పాములు పగబట్టడమనేది ఒక 'ట్రాష్' అంటూ కొట్టిపారేస్తున్నాడు విషనాగుల పాలిట కాలయముడు 'నాగభైరవ' చౌదరి! పగ-ప్రతీకారాలకు నాగుపాములు పెట్టింది పేరని, మన పూర్వులు చెప్పేవన్నీ కేవలం కల్పిత కథలేనని, నాగలోకం, నాగదేవతలు అనేవి పురాణ పురుషుల కల్పిత సృష్టేనంటూ కొట్టిపారేస్తున్న సర్ప సామ్రాట్ నాగభైరవ చౌదరి జీవితమే ఒక సాహస ఘట్టం!



సాధారణంగా 'పాము' అనగానే సగటు మనిషికి వొళ్లు జలధరించి వెన్నులో వొణుకు పుట్టుకొచ్చి నీరసపడిపోతాడు. పాములను ప్రత్యేకించి విషనాగులను సజీవంగా పట్టుకుని, ఆడించి, ఏడిపించి, ఒడించి వాటి కోపం తారాస్థాయికి చేరాక కసితీరా కాటువేయించుకుని విషం చిమ్మే సమయంలో తన ఉక్కు పిడికిళ్లతో దాన్ని బిగించి, పదునైన పళ్ళతో సంహరించి కరకర నమిలి మింగి 'బ్రేవ్' మంటూ త్రేన్చే సర్ప సామ్రాటట్టు మన మధ్యే తిరుగుతున్నాడంటే వినేవారికి ఆశ్చర్యంగా వుండొచ్చుగానీ, ఇది నమ్మాల్సిన నిజం. కళ్లెదుట కనిపించే సజీవసత్యం! విష సర్పాలే ఆహారంగా హాలాహలమే అమృతంగా సేవిస్తూ, జన బాహుళ్యంలో కోలాహలం సృష్టిస్తున్న నాగభైరవ సర్ప సంహార సరదాకు ప్రేరణ కేరళ రాష్ట్రానికి చెందిన 'మురుగన్' సర్ప విన్యాసం.

ధైర్య సాహసాలే ఉచ్ఛ్వావస నిశ్వాసలుగా జీవన యానం సాగిస్తున్న నాగభైరవ చౌదరి గుంటూరు జిల్లాకు చెందినవాడు. పదిహేను సంవత్సరాల కౌమార ప్రాయంలో పెద్ద చదువులు చదవడానికి పేదరికమొక శాపంగా పరిణమించిన కారణంగా చౌదరి ఒక పత్తి మిల్లులో చిరుద్యోగిగా మారాల్సి వచ్చింది.

తన యజమాని పనిపై కేరళ రాష్ట్రం వెళ్లిన చౌదరి జీవితాన్ని అక్కడ జరిగిన ఒక సంఘటన అనుకోని మ[illegible] తిప్పింది.కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో అశేష జన సముద్రంలో నడుమ, పాముల నాడించే ప్రదర్శనలిచ్చి, చివరికి వీటినే కరకర నమిలిమింగే 'మురుగన్'కు నాగభైరవ ఏకలవ్య శిష్యుడయ్యాడు. ఆనాటినుండీ వృత్తిపనిని వదిలేసి జీవితంలో ఏదో ఒకటి సాధించాలన్న మెరుపు ఆలోచన చౌదరి మేధస్సులో చోటు చేసుకుంది.ఆనాటి ఆ పట్టుదలే ఈనాటి ఈ సర్ప సామ్రాట్టు జీవిత చక్రాన్ని మరో మలుపు తిప్పింది.

యవ్వనపు తొలిరోజుల్లో మనసులో ముద్రించుకున్న 'మురుగన్' పాముల ప్రదర్శనతో పట్టుదల పెరిగి, ఇంటి నుండి పారిపోయిన చౌదరి విశాఖ అడవుల్లో విషసర్పాలతో సావాసం చేయనారంభించాడు. అక్కడే కోయజాతుల వారితో పరిచయం పెంచుకుని గరళ సేవనంతో మూలికా రససేవనం కూడా అభ్యాసం చేస్తూ మూడు సంవత్సరాలపాటు విశాఖ అడవుల్లో కాలం గడిపాడు.పాములను పట్టి శాలువాతో సమానంగా మెడలో వేసుకుని సంచరించడం సరదాగా మారిన తర్వాత విషనాగులను మచ్చిక చేసుకుని విషం పిం-

చేసి లిఫ్ట్ వైపు నడిచాడు. అతని వెనకే నేను.

ఓ పదిసార్లు కాలింగ్‌బెల్ నొక్కితేకాని మత్తునిద్రలో వున్న సుందరమ్మగారి మెలకువ రాలేదు. తలుపు తసీన ఆమె "అన్నం తినగానే నిద్ర ముంచుకొచ్చేసిందమ్మ. అత్తయ్యగారు ఎలా వున్నారు? ఏం అన్నారు? నేను రేపు వొస్తానని చెప్పావా? వడ్డించైనా" వరసపెట్టి ఆవలింతల్సి అపుకుంటూ అడిగారు.

"ఏం మాట్లాడ లేదు. మేం వెళ్ళే సరికి ఆంటి నిద్ర పోతున్నారు" అన్నాను.

"మీరు పడుకోండి నే పెడతాను" అన్నాను.

ఆమె బాగా అలసిపోయివున్నారేమో మరోమాట మాట్లాడకుండా "సరే" అంటూ గదిలోకి వెళ్లి మంచంపై వాలిపోయారు.

కాళ్లు, చేతులు కడుక్కుని డైనింగ్ టేబిల్ దగ్గరకి వచ్చి రెండు పళ్లాల్లో అన్నం, కూర వడ్డించాను. అప్పుడే అక్కడికి వచ్చిన అనంత్ గ్లాసుల్లో నీల్లు పోసాడు.

ఆ దృశ్యం ఎంతో మనోహరంగా వుంది నేను ఎప్పుడూ మగవాళ్లు గ్లాసుల్లో నీళ్లు పోయటం చూడలేదు. హోటల్లో సర్వర్స్ తప్ప.

టేబిల్ దగ్గర కుర్చీ లాక్కుని కూర్చుంటూ పళ్ళాన్ని దగ్గరకి లాక్కున్నాడు.

నేనూ పళ్ళెం ముందు కూర్చున్నాను

అతను నావైపు చూడనైనా చూడకుండా తన తిండిని తను ఏకాగ్రతగా తింటున్నాడు. అతను తినటం పూర్తి చేసి పళ్ళెం ముందు నుంచి లేస్తూ నాపళ్ళెం వైపు చూసి "ఆకలిగా లేదా? మొహమాటమా" ఎగతాళిలేని స్వరంతో అడిగాడు.

అతని వైపు చూశాను. కళ్లల్లోనూ ఎలాంటి హేళనా లేదు.


వాష్ బేసిన్‌లో కడుక్కున్న చేతిని నేప్‌కిన్‌తో తుడుచుకుంటు "జవాబు చెప్పరా" అడిగాడు.

అతనికి ఏమైనా చెప్పటానికి ముందు అసలు నేను ఎందుకని తినటం మొదలు పెట్టలేదో నాకే తెలియదు.

"నేను ఎదురుగా వుంటే తినడానికి ఇబ్బందిగా వుందా? నన్ను వెళ్లిపోమంటారా" అడిగాడు.

అతను ఆరు పదాలున్న తెలుగు వాక్యం మాట్లాడితే అందులో మూడు నాలుగు పదాలు ఇంగ్లీషు ఒకటో రెండో హిందీ కలసి వుంటాయి.

అన్నం కూర కలపటం మొదలు పెట్టాను. అతను నేను పూర్తిగా తినే వరకు ఆగలేదు. మొదటి ముద్ద నోట్లో పెట్టుకుంటుండగానే హాల్లో నుండి వెళ్లిపోయాడు. త్వరత్వరగా అన్నం తిని నా పళ్ళెం తీసేసాను. మిగిలిపోయిన పదార్థాలని ఫ్రిజ్‌లో పెడదాం అనుకుంటుండగా అతను వచ్చి "మీరూ రెస్ట్ తీసుకోండి' అంటూ చకచకా ఎక్కడవి అక్కడ సర్దేశాడు.



"గుడ్‌నైట్" చెప్పేసి తన గదిలోకి వెళ్లిపోయాడు

నేనూ గదిలోకి వెళ్లి పడుకున్నాను హఠాత్తుగా మెలకువ వచ్చింది. గుర్ర్... గుర్ర్... శబ్దం. సుందరమ్మగారి గురక. ఇటు నుంచి అటు తిరిగి పడుకున్నా నిద్రపట్టటం లేదు. గదిలోంచి హాల్లోకి అటు తిరిగి పడుకున్నా నిద్రపట్టటం లేదు. గదిలోంచి హాల్లోకి వచ్చాను. సోఫాలో కూర్చున్నాను. అనంత్ గదిలో వెలుగుతున్న దీపం తెరచి వున్న తలుపు నుంచి పల్చగా హాల్లోకి పడుతోంది. అనంత్ ఇంకా పడుకోలేదా? ఏం చేస్తున్నాడో మర్యాద కాదని తెలిసినా గదిలోకి తొంగి చూసాను. ఫాన్ ఫుల్ స్పీడులో తిరుగుతోంది. చదువుతూ చదువుతూ నిద్రపోయినట్టుగా తెరచి వున్న పుస్తకం. దుప్పటి కప్పి ఫ్యాన్ స్పీడ్ తగ్గించి లైట్ తీసేసి వచ్చి సోఫాలో పడుకున్నాను.

తెలవార్తుండగా అనంత్ బయటకి వచ్చాడు. జాగింగ్‌కి రెడీ అయివచ్చాడు.

"గుడ్‌మార్నింగ్" అన్నాడు

"గుడ్‌మార్నింగ్" అని విష్ చేయగానే తిరిగి ఏమని విష్ చెయ్యాలో తెలియక అతని వైపు నుంచి చూసులు తిప్పుకుంటూ చిన్నగా నవ్వాను చిరునవ్వుకి మించిన విష్ ఏముంటుంది?

"జాగింగ్‌కి వెళుతున్నాను. వస్తారా" అడిగాడు అనంత్.

నేను మాట్లాడలేదు. అతని వైపు రెప్పవాల్చకుండా చూశాను. అతను మెల్లగా నా దగ్గరకి వచ్చి " వస్తారా లేదా " అడిగాడు. నన్ను మాట్లాడించాలని అతని ముఖంలో కనిపించిన పట్టుదలకి కాస్త ఆశ్చర్యం వేసింది. కాని ఆ ఆశ్చర్యాన్ని బయటకి కనిపించకుండా నొక్కిపెట్టి " అలవాటు లేదు " అన్నాను.

" ఏంటి జాగింగా ? మాట్లాడటమా " టీజింగ్‌గా అడిగాడు.

" రెండూనూ "

" అబద్ధం " చప్పున అనేశాడు.

" ఏంటీ "

" ఆలోచిస్తే మీకే అర్థం అవుతుంది. ఇష్టం లేకపోయినా పర్లేదు. రండి. మార్నింగ్‌వాక్ బుగుంటుంది. " అన్నాడు.


" అలవాటు లేదు "

ఇప్పట్నుంచి అలవాటు చేసుకోండి. ఉదయంపూట నడకపరుగు చాల బాగుంటుంది రండి " అన్నాడు.

నిజానికి మార్నింగ్‌వాక్ అంటే ఇష్టమే. కాని ఇలా వెళ్లానని తెలిస్తే ప్రకాష్ కోప్పడతాడు. అతను ఎప్పుడూ నన్ను తనతో మార్నింగ్‌వాక్‌కి రమ్మని పిలవలేదు.

---

# కలియుగ విష పురుషుడు 'నాగభైరవ' చౌదరి



డుకుని తాగే భయంకర ప్రక్రియను ప్రదర్శించడం ప్రారంభించాడు. ఒకనాడు పేదరికంపై కసితో, పట్టుదలతో సాధించిన 'సర్పాలతో సహజీవనం విద్య'చివరకు పొట్టకూటికి కూలివిద్యగా మారింది. అభ్యాసంతో అలవాటుగా మారిన 'విషసేవనం', చివరికి ఎవరూ సాధించని లక్ష్యాలను ఛేదించి చరిత్ర సృష్టించాలన్న పట్టుదలకు దారితీసింది. ఆ పట్టుదలే చౌదరి సాధించిన ఖండాంతర ఖ్యాతికి నాంది పలికింది. గత 20 సంవత్సరాలనుండి ఆంధ్ర,కర్నాటక తమిళనాడు మహారాష్ట్రలలో దాదాపు నాలుగువేల ప్రదర్శనలిచ్చిన నాగభైరవ కడుపులో నాలుగువేల నాగులు పడగలు వాల్చాయి. నాలుగువేల విషనాగులను ఆహారంగా ఆరగించి దోసిళ్ల కొద్దీ విషాన్ని అమృతతుల్యంగా జుర్రుకున్నా, ఇప్పటికీ పరిపూర్ణ ఆరోగ్యవంతుడిగా మనగలుగుతూ, ఆధునిక మానవశాస్త్ర విజ్ఞానానికే ఒక సమాధానం చిక్కని ప్రశ్నగా శాస్త్రజ్ఞుల పాలిట ఒక పెద్ద సవాలుగా పరిణమించాడు నాగభైరవ. ఆయన శరీరంలోని రక్తంలో ప్రవహిస్తున్నది సగభాగం గరళమేనని పరిశోధకులు పరీక్షలతో నిర్ధారించి సంసార జీవితానికి అతను దూరంగా వుండాలని శాసించారు. ఆనాటినుండీ లక్ష్యసాధన పట్ల ఆసక్తి మరింత అధికమైంది. వంద్ధలాది విషసర్పాల నడుమ సీలు వేసిన కేబిన్‌లో 50 రోజులపాటు సర్పాలతో సాహచర్యం చేసే సాహసకృత్యానికి తెనాలిలో శ్రీకారం చుట్టి 'నాగభైరవ' అన్న బిరుదుతో సత్కారాన్ని అందుకున్నాడు. ఆ విజయస్ఫూర్తితో అనేక మార్లు పాముల ప్రదర్శనలో కాలనాగులు కసిగా కాటువేశాయి. ఈ కారణంగా పలుమార్లు చచ్చి బతికిన నాగభైరవ 'శరీరమంతా విషం నిండిన తనకిక చావులేదన్న' నిర్ణయానికి వచ్చి నిర్భయంగా విషసేవన విధానాన్ని అలవోకగా అలవాటు చేసుకున్నాడు. ఇలా సాహస సామ్రాట్టుగా చరిత్ర పుటల కెక్కిన నాగభైరవ చౌదరి ఢిల్లీ మహానగరంలో రెండు వేల విషనాగుల నడుమ 500 రోజులు సీలు వేసిన గదిలో సర్పాలతో సాహచర్యం చేసే ప్రదర్శనకు అనుమతి కావాలని భారత ప్రభుత్వాన్ని కోరాడు. చౌదరి సాహస ప్రదర్శనకు అటవీ, పర్యావరణశాఖలు అభ్యంతరం తెలపడంతో ఆ సాహస సంబరానికి తెరపడింది.

అనంతరం చౌదరి దృష్టి ఏకంగా అమెరికా మహానగరం వైపుకు మళ్లింది. మానవ మేధస్సుకు ప్రతీకగా నిలచిన అత్యాధునిక విజ్ఞానగని అమెరికాలో ఆదేశ అధ్యక్షుడి సమక్షంలో భయంకర 'కింగ్ కోబ్రా'లతో వొళ్లు గగుర్పొడిచే ప్రదర్శన నివ్వాలని ఉవ్విళ్లూరుతున్నట్లు చౌదరి తన ఆకాంక్షను వెలిబుచ్చాడు. ప్రపంచంలోకెల్లా భయంకర విషనాగుగా పేరొందిన 'కింగ్ కోబ్రా'లతో చెలగాటమాడి వీటిని రెచ్చగొట్టి కోపం తారాస్థాయికి చేరుకున్నాక తనను కసిగా కాటేసే సమయంలో దాన్ని పట్టి పదునైన దంతాల నడుమ బిగించి కరకర నమిలి అమెరికా అధ్యక్షుని ఆశ్చర్యపరచి ఎవరూ సాధించని ఘనకీర్తిని సాధించి ప్రపంచరికార్డుల చరిత్రలో శాశ్వత స్థానం సంపాదించుకోవాలన్న జీవిత లక్ష్యాన్ని ఈ సర్పసామ్రాట్టు చౌదరి వ్యక్తంచేశాడు.

**వి.ఎస్.ప్రసాద్**

"రాను" అన్నాను

"ఏం"పంతం పట్టినట్టే అడిగాడు

"చెప్పానుగా అలవాటు లేదని"

"ఇప్పుడోస్తే అదే అలవాటవుతుంది" నచ్చచెపుతున్నట్టే అన్నాడు

"రానంటే" చికాకుగా అన్నాను

"చెడు అలవాట్లు మానిపించటం ఎంత కష్టమో మంచి అలవాట్లు నేర్పించటం అంతే కష్టంగా వుంది. రాత్రి లైట్ తీసి ఫ్యాన్ స్పీడ్ పెంచినందుకు థ్యాంక్స్. అసలు నాకు అంత సేవ చేసారనేగా మీకో మంచి అలవాటు నేర్పించాలనుకుంది. ఓ యస్ బై"అతను వెళ్లిపోయాడు

సుందరమ్మగారున్నిద లేచి హాల్లోకి వచ్చారు.

"అదేమిటే అమ్మాయి, అప్పుడే నిద్రలేచావ్" అడిగాడు సుందరమ్మగారు.

"అలవాటుగా మెలకువ వచ్చింది"

"అనంత్ లేచాడా"

"ఆc జాగింగ్‌కి వెళ్లారు"

"ఎక్కడికి"

"ఉదయంపూట వ్యాయామం. పరిగెత్తడానికి వెళ్లాడు"అన్నాను వస్తున్న నవ్వుని బిగపెట్టి.

"వీడివన్నీ ఇంగ్లీషు వాళ్ల అలవాట్లు"అన్నారామె వంటగదిలోకి వెళ్లి

"ఇప్పుడు దేశంలో దాదాపు అంతా వెళుతున్నారు"

## 'ఏక్తా'కీ కహానీ



మారుతున్న యువతరం భావాల ప్రతినిధి ఏక్తా. భారతదేశంలోఅతి పిన్న వయస్కురాలైన టీ.వి.ప్రొడ్యూసర్ ఈ అమ్మాయి. మొదటి సంవత్సరం బి.కామ్.చదువు బోర్‌కొట్టేసి మధ్యలో వదిలేసింది. "ఏదైనా ప్రత్యేకమైన పని చేయాలన్నది నా తపన. సృజనాత్మకతకు చోటుండే టీ.వి.సీరియల్స్ నిర్మాణం నచ్చింది."అంటారామె. బాలాజీ టెలిఫిలిమ్స్ బ్యానర్‌లో పనిచేస్తున్న ఏక్తా నిర్మించిన మొదటి సీరియల్ 'హమ్ పాంచ్'. ఆ సీరియల్ ఏక్తా టాలెంట్ ఏమిటో నిరూపించింది. 'ధన్ ధమాకా' అంత్యాక్షరి ప్రోగ్రామ్‌లోనూ, 'మానో యా న మానో' పేరిట అతీంద్రియ శక్తుల గురించిన జీ టీ.వి.సీరియల్‌లోనూ బిజీబిజీగా వుంటోన్న ఏక్తా వయసు 19ఏళ్లే. 'పడోసన్','తేవర్' ఏక్తా చేపట్టిన మరో రెండు పెద్ద ప్రాజెక్టులు. "ఇంకా బోలెడు ఆలోచనలున్నాయి. ప్రణాళికలు వేస్తున్నాను. నా టాలెంట్, నా సామర్థ్యం పెంచుకునే పనిలో నిరంతరం కృషి చేస్తున్నాను. "అంటోంది మెరిసే కళ్లతో ఏక్తా.

"ఇదొక్కటే కాదులే ఈ ఇల్లు చూడు వాడొక్కడే వుంటాడు. ముప్పైఏళ్ళు వస్తున్నాయి. పెళ్లి పెటాకులు లేవు. తల్లికి వీడి గురించి ఎంత బెంగా" డికాషన్‌కి నీళ్లు పెడుతూ అన్నారు సుందరమ్మగారు.

"ఆవిడ ఏరి"

మన పక్క వూరే. మన ప్రకాష్‌కి స్నేహితుడు ఈ అనంత్. మీ అత్తగారికి అనంత్ తల్లికి మంచి స్నేహం. అనంత్ తండ్రి ఈ మధ్యే పోయారు. ఈ అనంత్ పెళ్లి గురించే ఆ తల్లి బెంగంతా" అన్నారు సుందరమ్మగారు

"ఎందుకని" కుతూహలంగా అడిగాను

"పెళ్లి చేసుకోనంటాడు. తల్లితో కలిసి వుండటానికి ఒప్పుకోడు. పెళ్లి చేసుకోకుండా ఇన్నేల్లు వచ్చినా కోరికలు ఆపుకోవటం కష్టం కదమ్మాయ్. వేరే స్త్రీలతో సంబంధాలు వుండివుంటాయని అందరికి అనుమానం. ఉన్నాయో లేదో ఎవ్వరూ కళ్లతో చూడలేదు. కాని అతని గురించి రకరకాలుగా అనుకుంటారు మగవాడు కదా. వాడిష్టమనుకో" అందామె పాలగిన్నె స్టవ్‌పై పెడుతూ.

"అటువంటప్పుడు మనం ఇక్కడ వుండటానికి ప్రకాష్ ఎలా ఒప్పుకున్నాడు"అనుమానంగా అడిగాను.

"నువ్విక్కడ ఎందుకుంటావ్? ఆసుపత్రిలో వుంటావ్ . నిన్ను ప్రతి క్షణం కంటికి రెప్పలా కాపలాకాయమని ప్రకాష్ చెప్పాడమ్మా నువ్వు చిన్న పిల్లవని లోకమాలిన్యాలు తెలియవని జాగ్రత్తగా చూడమని నిన్ను అర క్షణం కూడా ఒంటరిగా వదిలి ఉండొద్దని ప్రకాష్ ఒకటికి పదిసార్లు చెప్పాడమ్మా" చాల అమాయకంగా గొప్పరహస్యాన్ని చెప్పేశారు సుందరమ్మగారు.

నా బుగ్గల్లోకి వేడిరక్తం ఒక్కసారి పొంగింది.

"వీళ్లెవరూ నాపై పోలీసింగ్ చేయటానికి" వస్తున్న కోపాన్ని దిగమింగుతూ "చాల జాగ్రత్తగా నన్ను చూసుకోండి సుందరమ్మగారు, నాకు లోకజ్ఞానం, ముఖ్యంగా పురుషుల నీతి అసలు తెలియదు. కంటికిరెప్పలా చూసుకోండి" ప్రసన్నంగా ముఖం పెట్టి అనేసాను.

ఆవిడ ముఖం చింపిరి చేటే అయింది.

"మనం హాస్పటల్‌కి వెళ్లాలిగా. డ్రైవర్ వచ్చేసరికి తయ్యారుగా వుంటే వెళ్లిరావచ్చు" అన్నారు సుందరమ్మగారు.

తలూపి గదిలోకి వెళ్లాను

** ** **

హాస్పటల్‌ని సుందరమ్మగారు కళ్లు నులుపుకుంటూ చూస్తూ "అమ్మాయ్ ఇది హాస్పటలా"అన్నారు.

నవ్వాను .ఇద్దరం ఆంటి గదికి వెళ్లాం.

"ఇద్దరు వుండకూడదంట" అన్నారు సుందరమ్మగారు "నేనుంటాను. మీరు ఇంటికి వెళ్లాలనుకుంటే వెళ్లండి" చెప్పాను

సుందరమ్మగారు, సుబ్బమ్మ వెళ్లిపోయారు.వారం రోజులు గడిచాయి. హాస్పిటల్లోనే వున్నాను. అనంత్ కనిపించలేదు. సుందరమ్మగారు, సుబ్బమ్మగారు వచ్చి వెళుతున్నారు.

ప్రకాష్, ఆదిలక్ష్మి, అనంత వచ్చారు.

ప్రకాష్ డాక్టర్స్‌తో మాట్లాడాడు. ఆదిలక్ష్మి, అనంత మాటల వల్ల అతను మర్నాడు ఉదయం బొంబే వెళ్లి అక్కడ నుంచి అమెరికా వెళ్లిపోతున్నాడని తెలిసింది. ప్రకాష్ నాతో ఏం మాట్లాడటంలేదు.

"ప్రకాష్‌తో మాట్లాడాలి. కాస్త తనతో చెప్పరా"అడిగాను సుందరమ్మగారు ప్రకాస్ కి వార్త చేరవేసారు.

బయటకి వెళ్ళబోతున్న ప్రకాష్ ఆగి వెనక్కి వచ్చి "ఏంటి" అన్నాడు

"రేపు వెళుతున్నారంట కదా. మాట్లాడాలి"శాంతంగా అడిగాను

"ఏం మాట్లాడాలి" అసహనంగా అడిగాడు

"ఇలా వీలుకాదు. కాస్త స్థిమితంగా మాట్లాడాలి"

"టైం లేదు" అన్నాడు

"ఏంట్రా పెళ్లాంతో గుసగుసలు" వేళాకోళంగా అంది ఆదిలక్ష్మి.

"చూడు, ఛండాలంగా నీవలనే మాటలు ఏంటి మాట్లాడేది. నాకు వీలుకాదు" చరచరా బయటకి వెళ్లిపోయాడు

అతని వెనక కొంతదూరం వెళ్లి రిసెప్షన్ కౌంటర్ దగ్గర ఆగిపోయాను

"ప్రకాష్! నువ్వు ఇప్పుడు నాతో మాట్లాడకపోతే ఇంకెప్పుడు నువ్వు మాట్లాడాలని ప్రయత్నించినా నేను మాట్లాడను" కఠినంగా స్థిరంగా చెప్పాను

"బెదిరిస్తున్నావా"

"ఏమైనా అనుకో"

"పెళ్లం బెదిరింపుకి లొంగడీ ప్రకాష్" పొగరుగా అన్నాడు

నోటమాటరానట్టు రకరకాల భావాలతో వుక్కిరిబిక్కిరి అవుతూ అలాగే నిలబడిపోయాను"

ప్రకాష్ వెళ్లిపోయాడు

అయిపోయింది. అంతా అయిపోయింది.

ఎంతో సామరస్యంతో, మరెంతో శాంతితో నేను పొందాలనుకున్నది కేవలం నాలుగు మాటల్లో పోయింది.

నేనిప్పుడేం చెయ్యాలి

నా అడుగు ముందుకా వెనక్కా.......

నిర్లక్ష్యంతో వెళ్లిపోయాడు. నేనేం చెయ్యాలి?

అలా ఎంతసేపు అక్కడ నిలబడిపోయానో నాకే తెలియదు

"హాయ్c" అని వినిపిస్తే ఈ లోకంలోకి వచ్చాను

అనంత్

నోటమాట రాలేదు.

"ఏమయింది సుధా" తిరిగి లాలనగా అడిగాడు

ఆ పలకరింపుకి కళ్లల్లో నీల్లు తిరిగాయి

"రండి బయటకి వెళ్లి మాట్లాడుకుందాం" అన్నాడు అనంత్

అతని వెనకే నడిచాను

కవాసాకి స్టార్ట్ చేసాడు బండి ఆసుపత్రి ఆవరణ దాటి జూబ్లిహిల్స్ మీదుగా మాదాపూర్‌మీదుగా కాస్త దూరం వెళ్లి విశాలమైన ఆవరణలో ఆగింది. చుట్టూ ఎత్తైన కొండరాళ్ళు. నిర్మానుష్యంగా, నిశ్శబ్దంగా వుంది.

"చెప్పండి" అన్నాడు

అప్పటికి నాలో భావావేశం కొంత తగ్గింది. అయినా నోరు విప్పి 'ప్రకాష్ నాతో మాట్లాడనన్నాడు'అని చెప్పలేకపోయాను.

అతను ఇవన్ని ఎలా తీసుకుంటాడో తెలియదు కదా!

అతనూ తిరిగి రెట్టించలేదు.

"సినిమాకి వెళదామా" అడిగాడు

సినిమా మన మూడ్‌ని కాస్త తేలిక చేస్తుంది. ఆలోచించే ఓపిక లేక "సరే" అన్నాను.

అతను బండి స్టార్ట్ చేస్తూ "ప్రకాష్ రేపు వెళుతున్నాడు తెలుసా" అడిగాడు

"ఆc"

"అందికేనా" నవ్వుతూ అడిగాడు

"కాదు"

"కలిసాడా"

"ఆc"

"ఆంటి దగ్గర ఎవరున్నారు" అడిగాడు

"సుందరమ్మగారు"

"మీరు ప్రకాష్‌తో ఎళ్లక పోయారా" నేనేదో మిస్ చేసినట్టు అన్నాడు

నేను జవాబుచెప్పలేదు

బండి ఆపాడు. తలతిప్పి చూశాను. దీపాల వెలుగులో వెలిగిపోతుంది ఆ ప్రాంతమంతా.

"ఏంటిది" కుతూహలంగా అడిగాను

"డాబా" అన్నాడు.

"అంటే"

"పంజాబీలు దాబాలకి ప్రసిద్ధి రండి, చూద్దురు గాని"అతను నడిచాడు లోపలికి.

అతని వెంటే నేను. వెళుతు వెళుతు తలెత్తి బోర్డుపై అక్షరాలు చదివాను

ఒన్లీ ఫర్ ఫ్యామిలీ

అతను అదే సమయంలో ఎందుకో నావైపు చూశాడు ఇద్దరి ముఖాలలో నవ్వు

"ఇక్కడికి వద్దు"అన్నాను

"ఏం"అడిగాడు

"ఫ్యామిలీ చెత్తగా వుంది"

"ఫ్యామిలీ అంటే అర్థం మారుద్దాం రండి" నవ్వుతూ అన్నాడు

"ఏమని"

" స్నేహమని ఇద్దరు వ్యక్తులని. ఆలోచిద్దాం రండి" సీరియస్‌గా అన్నాడు

అడుగు ముందుకు వేసాను

మెనూ ఆర్డర్ చేసి " ఏం చదువుకున్నారు" అనడిగాడు

" డిగ్రీ పాస్ అయ్యాను"

"ఎందుకు ఆపేశావ్"

"పెళ్లి అయిపోయిందిగా"

"మీకు చదువుకోవాలని వుంటే పెళ్లి అయిపోయినా చదువుకోవచ్చుగా "అన్నాడు

"నాకు బాగా చదువుకోవాలని కోరిక. మా ఇంట్లో ఒప్పుకోలేదు. ప్రకాష్ అసలు నా మాట వినిపించుకోడు. తనేమో పెళ్లయి నా చదువుకోవచ్చు. అదీ అమెరికా వెళ్లి . నేనిక్కడ అందరి సేవలు చేస్తూ బ్రతకాలి. అదేమంటే నీకు పిల్లలా ఇల్లా అంటారు. ఛీ,ఛీ అసలీ పెళ్ళిని కనిపెట్టిందెవరో " వుక్రోషంగా అన్నాను

" మరి పెళ్లి ఎందుకు చేసుకున్నారు "

" నేనేం చేసుకోలేదు. చేశారు. వద్దని ఏడ్చినా చేశారు " చికాకుగా చెప్పాను

ఆర్డర్ చేసిన పదార్థాలు వచ్చాయి.

ప్లేట్స్ లోఅనంతే సర్వ్ చేశాడు.

" ఏం చదువుకున్నారు "

" ఏం చదివివుంటానంటావ్ "

అతను కష్టపడి నన్ను మన్నిస్తున్నట్టు అర్థం అవుతుంది. కాని ఇంత త్వరగా ఏకవచనంలోకి వచ్చేస్తాడనుకోలేదు. అతను అలా పిలవడం బాగుంది.

" [illegible]మా "

" ఊహించు "

"తెలియదు "

" డాక్టర్ని. కార్డియాలజిస్ట్‌ని "

" ఎందుకంత ఆశ్చర్యం "

"డాక్టర్లకి ఫ్యూట్ వాయించటం వస్తుందా " ఇంకాస్త ఆశ్చర్యంగా అడిగాను.

" ఎప్పుడు విన్నారు " ఆశ్చర్యంగా అడిగాడు.

" మేం వచ్చిన రోజు రాత్రి డాబాపై వాయిస్తుంటే " నవ్వుతూ అన్నాను.

" నచ్చిందా "

" ఆc "

తినటం అయ్యాక బిల్ ఇచ్చాడు.

" ఏ సినిమాకి వెళదాం " అడిగాడు.

" ఇక్కడి సినిమాల గురించి తెలియదుగా "

" ఆంటి దగ్గరకి వెళ్ళాలా " అడిగాడు.

" అక్కర్లేదు. అక్కడ యిద్దర్ని వుండనివ్వరు. నే వెళితే సుందరమ్మగారు ఎక్కడికి వెళతారు " అన్నాను.

" నిజమే. సినిమా థియేటర్లో ఇష్టమా? ఇంట్లో చూడటం ఇష్టమా " అడిగాడు.

" థియేటర్‌లోనే. లైన్‌లో నిలబడాలి. టికెట్స్ దొరుకుతాయో లే[illegible]ని బెంగపడాలి. ఎలాంటి సీట్స్ వస్తాయోనని ఆరాటపడాలి. ఇంటర్‌వెల్‌లో కూల్‌డ్రింక్స్, చిప్స్, పాప్‌కార్న్ లాంటివి లాగించాలి. అదే సినిమా చూడటమంటే. ఏమంటావ్ " నవ్వుతూ అన్నాను.

" నువ్వు చెప్పటం చూస్తుంటే నాకు థియేటర్‌లోనే సినిమా చూడాలనిపిస్తోంది. తెలుగా, ఇంగ్లీషా " అడిగాడు.

" ఏదైనా పర్లేదు "

" సరే నడు దేనికి దొరికితే అది చూద్దాం " అన్నాడు.

తడబడకుండా చాల కాన్ఫిడెంట్‌గా అతన్ని నువ్వూ అనగలిగాను.

సినిమాకి వెళ్లాం.

కుర్చీలో మఠం వేసుకూర్చుని కార్న్‌పాప్ నమిలుట్తూ సినిమా చూసినా అలా కూర్చోవద్దని కానీ, ఏంటా కూర్చోవటమనికానీ అనంత్ నన్ను మందలించలేదు.

అతనితో కలసి ఇంటికొచ్చినప్పుడు అతను ఒంటరిగా వుంటాడు కదా ఎలా అనే తటపటాయింపు నాలో కలగలేదు.

ఇంటికి వెళ్లాం. అతను స్నానం చేసి పైజమాలాల్చీ వేసుకున్నాడు.

నేనూ స్నానం చేసి కోలారంగు నూలు చీర కట్టుకున్నాను.

బ్లాక్ టీ చేసాడు. పాలు లేని తేనెరంగు టీని ఒక గుక్క తాగి " భలే వుందే " అన్నాను.

అతను టి.వి. ఆన్ చేశాడు.

" టి.వి. పెట్టారేంటి " అడిగాను

" మురళిపై మనసు లేదిప్పుడు "

" నాకు వినాలని ఉంది " పట్టుదలగా అడిగాను.

" ఈ నాలుగుగోడల మధ్యా వాయించాలనిపించదు. సారీ. మరోసారి. ఇంక పడుకోండి. రేపు ఉదయమే ఏర్‌పోర్ట్‌కి వెళ్లాలిగా " అన్నాడు.

" ఎవరు రమ్మన్నారు?"

" ఎవరు రమ్మనాలి ? వెళుతుంది ప్రకాష్. మీరు ఇలాంటివి ఏవీ పట్టించుకోకుండా వెళ్ళాలి " నవ్వుతూ అన్నాడు అనంత్.

" నేను పట్టిపట్టి అతని నవ్వుని చూస్తుంటే " సారీ. హర్ట్ చేసానా " నొచ్చుకుంటూ అడిగాడు.

అతని నవ్వు నాలోని స్పందనా నాడులని రహస్యంగా ఉండుండి మీటుతోంది. అతని మాటలు నచ్చక చప్పున " మిమ్మల్ని మీ భార్య అలా ట్రీట్ చేసినా మీరు పట్టుకువేలాడతారా " ఆరాతీశాను.

" ప్రస్తుతానికి భార్యలేదుగా. ఎలా వేలాడతానో చెప్పలేను " నవ్వుతూ అన్నాడు.

" గుడ్‌నైట్ " అతను తన గదిలోకి వెళుతూ అన్నాడు.

నేను నీ గదిలోకి వెళ్లి పక్కపై వాలాను.

మర్నాడు ఉదయం నేను లేచి రెడీ అవుతుంటే కాలింగ్‌బెల్ మోగింది.

అనంత్ స్నానం చేస్తున్నాడు. నేను వెళ్ళి తలుపు తీసాను. ఎదురుగా ప్రకాష్.

నన్ను లోపలికి ఒక్క తోపు తోసి విసురుగా లోపలికి వచ్చాడు. ఆ విసురుకి నేను తలదువ్వుకుంటున్న దువ్వెన చేతిలోంచి జారి ఎగిరి అంత దూరానపడింది.

అతని చూపులు నా మీదనిప్పులు కురిపిస్తున్నాయి.

" రాత్రంతా ఇక్కడే ఉన్నావా "

" ఆc "

" ఎలా వచ్చావ్ ఇక్కడికి "

" హాస్టల్ నుంచి దాబాకి వెళ్లాం. అక్కడ నుంచి సినిమాకి. తర్వాత ఇంటికి " స్పష్టంగా చెప్పాను.

" ఏంటి వాడితో తిరుగుళ్లు. సిగ్గులేకుండా ? ఎంత ధైర్యం నీకు ? నా ముందే ఇన్ని వేషాలు వేస్తున్నావా అన్నాడు.

నేను ప్రకాష్ చూపుల్నే చూస్తున్నాను.

" ఏంటి అనంత్‌కి నీకూ ఉన్న సంబంధం "

అతన్నే చూస్తున్నాను.

" చెప్పు. మాట్లాడవేం "

" ఏం చెప్పాలి "

" మీ ఇద్దరి సంబంధం "

" మీకూ నాకూ వున్న సంబంధం మాత్రం కాదు " కఠినంగా చెప్పాను.

" ఎంత పొగరు నీకు " జుట్టు గుప్పిట బిగించి

ఈర్ష్యగా అనుమానంతో, క్రోధంతో కణకణలాడుతోన్న నిప్పుల్లాంటి చూపులని తట్టుకోటానికి నన్ను నేను కంట్రోల్ చేసుకోడానికి, అనంత్‌ని నొప్పించకుండా ఉండాలనే తాపత్రయంతో నా నోటిని గట్టిగా కట్టేసుకోడానికి నేను చాలా శక్తిని కూడదీసుకోవలసి వచ్చింది.

అయితే ఆ శక్తి కూడా ఎక్కువసేపు నిలబడలేదు.

" జుట్టు వదులు "

ఫట్‌ఫట్‌మని చెంపలు వాయించేసాడు.

చప్పున ప్రకాష్ మెడదగ్గర చొక్కా గుప్పిట బలంగా బిగించి

" ఎందుకొట్టావ్ ? అసలు నువ్వెవడివిరా నన్ను కొట్టడానికి "

" నీ మొగుడిని "

" నోర్ముయ్c "

అంతే ప్రకాష్ నా వీపు వంచి కొట్టడం మొదలుపెట్టాడు.

" స్వప్నాజీ రెడీయా " హాల్లో నుంచి అనంత్ కేక .

ప్రకాష్ నన్ను వదిలేశాడు.

షర్ట్ సరిచేసుకొని బయటకి వెళ్ళాడు.

" హాలో " నవ్వుతూ అనంత్‌ని విష్ చేశాడు.

" ఏర్‌పోర్ట్‌కి బయలుదేరుతున్నాం " నవ్వుతూ అన్నాడు అనంత్

" ఎలా వుంది నీ జర్నలిస్ట్ జీవితం "

" అరవైఇన్‌వెస్టిగేషన్స్. ఆరు వార్తలు "

" కాఫీ తాగుదామా " అడిగాడు అనంత్.

" ష్యూర్ " అంటున్నాడు ప్రకాష్.

గదిలోకి అన్ని మాటలు వినిపిస్తున్నాయి.

నా తల తిరిగిపోయింది.

ప్రకాష్ చాలా ప్రమాదకరమైన వ్యక్తిగా తోచాడు. ఎంత అవలీలగా నటించేస్తున్నాడో. నాకు నోటమాట రావటం లేదు. రకరకాల భావాలతో వుక్కిరిబిక్కిరి అవుతూ గదిలోనే నిలబడిపోయాను.

" స్వప్నా ! కాఫీ చల్లారిపోతోంది " బయటనుంచి అనంత్ కేక.

" అలిగింది. తనని వదిలి వెళుతున్నానని. ఏర్‌పోర్ట్‌కి కూడా రాలేదంట " అని ఆగి " ఒక్క నిమిషం " అంటూ కాఫీ కప్పుతో ప్రకాష్ గదిలోకి వచ్చాడు.

" నువ్వు ఏ ఏర్‌పోర్ట్‌కి రానవసరం లేదు. ఈరోజే ఇంటికి వెళ్లిపో. సుందరమ్మగారికి అప్పచెపితే ఆవిడ నిన్ను పూర్తిగా వదిలేసింది. నా ప్రయాణం పాడుకాకూడదని ఇప్పుడు నేను ఎవ్వరితో గొడవపెట్టుకోవటం లేదు. తక్షణం ఈ యిల్లు వదిలి అనంతక్క ఇంటికి వెళ్లిపో. అనంతక్కకి చెపుతాను " అన్నాడు.

" నేను వెళ్లను " ఖచ్చితంగా చెప్పాను.

" వెళ్లవా "

" వెళ్లను "

"ఏం "

" ఇక్కడికి రమ్మనటం, పొమ్మనటం అంతా మీ ఇష్టమేనా ? నేను ఎవ్వరి యింటికి వెళ్లను " స్పష్టంగా చెప్పాను.

" వాడి అండ చూసుకునే యిలా వాగుతున్నావా " పదునుగా అడిగాడు.

ప్రకాష్‌తో మాట్లాడటానికే అసహ్యం వేసింది.

" నీ పొగరు ఎలా అణచాలో నాకు తెలుసు. ఇందాక సుబ్బమ్మగారింటికి పనుండి వెళ్లినపుడు అమ్మ దగ్గర సుందరమ్మగారు వున్నారని తెలిసింది. మరి నువ్వు ఏమయ్యావని ఆలోచిస్తే ఇక్కడికి వచ్చివుంటావేమోనని అనుమానం వచ్చి వచ్చాను. నా అనుమానం నిజమయింది.రెడ్‌హాండెడ్‌గా నిన్ను పట్టుకుందామని నేనే వచ్చాను. ఇంతమంది కళ్లు కప్పి ఇంతలా ప్రవర్తించావంటే అమ్మో నువ్వు మామూలు ఆడదానివి కాదు. నువ్వు అమెరికా కూడా రావొద్దు. అక్కడనా పనులతో తిరుగుతుంటాను. నువ్వు ఎన్ని వేషాలైనా వేయగలవే. నే వెళ్లి అక్కడికి పంపిస్తాను. నాతోనే నిన్ను తీసుకువెళ్లటం ఏమంత బాగుండదు " అన్నాడు.

అతనితో వాదనకి దిగటం దండగ అనిపించింది.

ప్రకాష్ గదిలోంచి వెళ్లిపోయాడు- నా మనసులోంచే పూర్తిగా వెళ్లిపోయాడు.

నేను గదిలోంచి బయటకు రాలేదు.

వాళ్లిద్దరూ కలసి వెళ్లిపోయిన చప్పుడు.

ఆ గదిలో ఒంటరిగా చాలాసేపు కూర్చుండిపోయాను.

ఏం జరిగింది అనే విషయం కంటే ఏం చెయ్యాలి అని చాలాసేపు ఆలోచించాను.

ప్రకాష్‌తో నేను ఏ రోజూ ఆనందంగా లేను. ఆ పెళ్లిళ్లు, సంసారం నాకు సరిపడవు. నాకు నచ్చిన జీవితాన్ని ఓ కొత్త బంగారు మనసున్న లోకాన్ని నిర్మించుకోవాలి. అది అంత తేలికైన విషయం కాదు.

కూర్చున్నచోట నుంచి లేచి ముఖం కడుక్కున్నాను. జడ అల్లుకుని వంటగదిలోకి వెళ్లి ఇంతకు ముందు ప్రకాష్ గదిలోకి తెచ్చిన కాఫీ సింక్‌లో పోసేసి కప్పు కడిగేశాను. కుక్కర్‌లో బియ్యం, పప్పు పెట్టాను. వంకాయకూర చేశాను. రసం చేశాను. స్టవ్ ఆఫ్ చేసి కాసేపు అయ్యాక పప్పుదించి పోపు పెట్టాను.

హాల్లో వున్న షల్ఫ్‌లోని పుస్తకాలలోంచి ఒకటి అందుకొని చదువుతుంటే అనంత్ వచ్చాడు.

" ఆర్ యూ ఆల్‌రైట్ " అడిగాడు.

" ఆకలేస్తుంది. త్వరగారా " అన్నాను.

అతను డ్రెస్ చేంజ్ చేసుకొని వచ్చాడు.

పెద్దగా మాట్లాడుకోకుండా భోజనం ముగించాం.

మేం డైనింగ్ టేబిల్ సర్దుతుండగా ఆదిలక్ష్మి, అనంత వచ్చారు.

అనంత్‌ని పలకరించారు.

" బయలుదేరు " అంది ఆదిలక్ష్మి.

అనంత్ ముందు వాళ్లు నాతో ఏ తగాదా పెట్టుకోరని అర్థమయింది.

" రేపు నేను అమ్మావాళ్లింటికి వెళదాం అనుకుంటున్నాను " అన్నాను.

" నువ్విపుడు మీ అమ్మగారింటికి వెళ్లికూర్చుంటే ఇక్కడ అమ్మ దగ్గర ఎలాగా. హాస్పటల్‌కి వెళ్లిపో " అంది అనంతలక్ష్మి.

" ప్రకాష్ ఇక్కడ ఉండొద్దన్నారు "

" ఉండకపోతే ఎలా ? ఎవరుంటారు యిక్కడ "

" ఉండనని నేననలేదే "

అనంత్ ఏదో పనివున్నట్టు అక్కడనుంచి లేచి వెళ్లిపోయాడు.

నేను ఇప్పుడు ఇంటికి వెళ్లిపోతే ఆంటి దగ్గర వుండే బాధ్యత వీళ్లిద్దరిలో ఒకరిపై పడుతుంది. అందుకే చాలా బ్యాలన్స్‌డ్‌గా మాట్లాడుతున్నారని అర్థం అయింది.

ఉదయం అంతా ఆలోచించుకొని వున్నానేమో నేనూ కాస్త జాగ్రత్తగానే వ్యవహరించదల్చుకున్నాను.

" ఆంటి దగ్గర ఉండమంటే వుంటాను " అన్నాను.

అరగంటలో ముగ్గురం బయలుదేరి హాస్పటల్‌కి వెళ్లాం. పై ఫ్లోర్‌కి కాల్ చేసి ముందు సుందరమ్మగారిని కిందికి పిలిచాం. ఆవిడ దగ్గరున్న అటెండెంట్ పాస్ తీసుకొని నేను ఆంటి గదిలోకి వెళ్లిపోయాను.

అనంతలక్ష్మి, ఆదిలక్ష్మి సుందరమ్మగారిని తీసుకొని వెళ్లిపోయారు.

వారం రోజులు గడిచాయి. ఆంటిలో కాస్త కదలిక. మరో వారం రోజులు చూసి ఇంటికి తీసుకువెళ్లి అక్కడే మెడిసిన్స్ కంటిన్యూ చేయవచ్చని డాక్టర్స్ చెప్పారు.

ఆ రోజు రాత్రి ఎనిమిది అవుతుంటే అనంత్ వచ్చాడు.

" ఇప్పుడెలా రాగలిగారు " ఆశ్చర్యంగా అడిగాను.

" డాక్టర్స్‌కి విజిటింగ్ అవర్స్ వుండవు కదా " నవ్వుతూ అన్నాడు.

" చదివింది మెడిసెనే కానీ చేస్తున్న ఉద్యోగం జర్నలిస్ట్‌గా నేగా " అన్నాను.

" ఎప్పుడైనా ఎక్కడైనా అవలీలగా జర్నలిస్టులే దూరిపోగలరండి " అన్నాడు అనంత్.

అతన్ని చూస్తుంటే బోల్డంత సంతోషం వేసింది.

కింద రెస్టారెంట్‌కి వెళ్లి లిమ్కా తాగాం. అతను ఆంటి గురించి కనుక్కుని వెళతానని బయలుదేరాడు.

" కాస్త మాట్లాడాలి " అన్నాను.

ఏంటన్నట్టు చూశాడు.

నాభవిష్యత్తు గురించి అతనితో మాత్రమే చర్చించగలననిపిస్తోంది. నిలబడిన చోటే మాట్లాడలేం కదా అనుకొని " ఇప్పుడు కాదు కాస్త తీరుబడిగా. మీకు నాకు వీలైనపుడు త్వరలో " అన్నాను.

" ఓ. ష్యూర్. బై " అతను వెళ్లిపోయాడు.

నేను ఆంటి దగ్గరకి వెళ్లిపోయాను.

××× ××× ×××

మూడు దినాలు భారంగా గడిచాయి. నాలుగోరోజు అనంత్‌తో మాట్లాడే అవకాశం దొరికింది. సుందరమ్మగారిని ఆంటి దగ్గర వుంచి అనంత్‌కి ఫోన్ చేసాను. అతనూ ఖాళీగానే ఉన్నానని రమ్మని చెప్పగానే అతని ఇంటికి వెళ్లాను.

ప్రకాష్ గొడవపడి వెళ్లిపోయాక తిరిగి నేను ఆ ఇంటికి రావటం అదే మొదటిసారి. అవమాన పవనమొకటి గుండెగాయాన్ని తాకింది.

కాసేపు ఏం మాట్లాడలేక పోయాను.

అనంత్ కాఫీ చేసి ఇచ్చాడు. తన గదిలోకి తీసుకువెళ్లాడు. తన ఫోన్, ఫ్యాక్స్ మెషిన్, పర్సనల్ కంప్యూటర్ని చూపించాడు. అతని గదిలో బోల్డన్ని పుస్తకాలు. క్యాసెట్లు. గోర్కి రచనలు చాలా కనిపించాయి.

" పెద్దగా ఆసక్తి లేదు. నాన్నకి ఇష్టమని మెడిసెన్‌లో జాయిన్ అయ్యాను. జర్నలిజం నాకెప్పుడూ ఫాసినేటింగ్‌గా అనిపించేది. యం.బి.బి.యస్. అవ్వగానే జర్నలిజంలో జాయిన్ అయాను. తర్వాత న్యూస్‌పేపర్స్‌లో చిన్న చిన్న ఉద్యోగాలు. అలా అలా కావల్సిన పేపర్‌లో ఉద్యోగం దొరికింది. ప్రకాష్ నాకు యం.బి.బి.యస్.లో జాయిన్ కాకముందే తెలుసు. పర్సనల్ ఫ్రెండ్‌షిప్ డెవలప్ కాలేదు. మా అమ్మగారు ఆంటి మంచి స్నేహితులు. దగ్గర బంధువులు. పెళ్లిళ్లపై పెద్దగా ఆసక్తి లేదు అందుకే మీ పెళ్లికి రాలేదు " అన్నాడు అనంత్.

అనంత్ తన గురించి కొన్ని విషయాలు చెప్పగానే నాకు కాస్త వూపిరిపీల్చుకున్నట్టయింది.

" నాకు బాగా చదువుకోవాలని ఉండేది. డాక్టర్ని అవుదాం అనుకున్నాను. పెళ్లి చేసేశారు. ఎం.ఎ. చేసి ఇంకా ఇంకా చదువుకోవాలనుకున్నాను. అమ్మవాళ్లు వొప్పుకోలేదు. ప్రకాష్ ఒప్పుకోలేదు. నాకు ఇప్పుడు చదువుకోవాలని ఉంది. నా బ్రతుకు నేను బ్రతకాలనుకుంటున్నాను. నాకు ఉద్యోగం కావాలి " అన్నాను.

" ఉద్యోగమా..... ఏ ఉద్యోగం చేస్తారు. మీ ఇళ్లలో ఒప్పుకోరుగా " అన్నాడు.

"ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోపోయినా నేను ఉద్యోగం చెయ్యాలనుకుంటున్నాను. చేస్తాను. పేపర్‌లో వాంటెడ్ కాలమ్స్‌లో ఉద్యోగ ప్రకటనలు చూశాను. ఇవిగోండి ఎడ్రస్సులు. అప్లికేషన్ పెట్టుకుంటున్నాను. మీ దగ్గర టైప్‌మిషన్ వుందిగా. నాక్కాస్త అప్లికేషన్ టైప్ చేసిపెడతావా " అడిగాను.

అతను నేనిచ్చిన వివరాలు తీసుకొని అప్లికేషన్, బయోడేటా కంప్యూటర్‌కి ఫీడ్ చేసి ఇచ్చాడు.

ఎందుకూ? ఏంటి - లాంటి ప్రశ్నలు లేకుండా.

" థాంక్యూ " అన్నాను. ఆ పేపర్లని బ్యాగ్‌లో పెట్టుకుంటూ.

** ** **

వారం రోజులు గడిచాయి. ఈ వారం దినాలలో కొన్ని విషయాలు జరిగాయి. అనంత్‌కి ఇబ్బంది లేకుండా అని చెప్పి అంకుల్ వేరే చోట వేరే అపార్ట్‌మెంట్‌లో డబల్ బెడ్‌రూం ఫ్లాట్ అద్దెకు తీసుకున్నారు. సుందరమ్మగారు వెళ్లి మినిమమ్ కావలసిన వస్తువులన్నీ సుబ్బమ్మ గారు, డ్రైవర్ సాయంతో అమర్చారు. ఆంటి ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చారు.

అమ్మ వచ్చింది మొగల్తూరు నుంచి. అమ్మకి నాకు నా పెళ్లి విషయంలో కాస్త మాటలు జరిగాయి కదా. కాని నాకు తెలుసు అమ్మకీ సొంత యిష్టాలని నిర్ణయించుకొని అమలు చేయగలిగే పరిస్థితులు లేవని. అమ్మపై కోపం పెట్టుకోవడం నన్ను నేను కోపగించుకోవటమే.

అమ్మని చూసిన సంతోషం ఐదు నిమిషాలు కూడ నిలవలేదు.

" అల్లుడుగారు అమెరికా వెళుతుంటే మాకు తెలియచేయనవసరం లేదా? ఇంట్లో అంతమంది ఆడాళ్లు వుండగా చిన్నపిల్లని నిన్ను హాస్పటల్లో ఉంచుతారా? ఉండనని చెప్పలేదా? మామీద ఇంతెత్తున ప్రతిదానికీ లేచేదానివి. నువ్విక్కడ ఏం చేస్తావ్? అమెరికా వెళ్లిపో. వాళ్లు టికెట్టు కొననంటే మేం కొంటాం. అసలు మేంవున్నాం అనుకున్నావా ! ఏ విషయాలు రాయవేం? నీ తెలివితక్కువతనంతో మాకు టెన్షన్ " విసుక్కుంది.

నేనేం మాట్లాడలేదు.

" మొదట్లో ఆ అనంత్ ఇంట్లో వున్నారా? ఎందుకున్నావ్? మీ అత్తగారికి అయితే మొహమాటం. వాళ్లకి లక్షపనులు ఆ కుటుంబంతో, నీకేం అవసరం " కసిరింది.

నన్ను నేను శాంతపర్చుకుంటూ "నాకు వీసా దొరకదంట. అదీకాక నన్ను అక్కడికి రావొద్దని అన్నారు. నేనిక్కడ ఏదైనా చదువుకుంటాను " మెల్లగా అన్నాను.

" ఇప్పుడేం చదువు. తెలివి తెల్లారినట్టే వుంది. ఇప్పటికే నీది ఏం సంసారమో అర్థంకాక నెత్తీనోరు బాదుకుంటుంటే అతనేమో అమెరికాలో ఒంటరిగా చదువు వెలగబెడతాడంట. ఈవిడ ఇక్కడ చదువుతుందంట. మగవాళ్లని ఒంటరిగా వదలకూడదు. వయస్సులో వున్నారు. అసలే అమెరికా. ఏది ఎలా జరిగినా రేపు నష్టపోయేది నువ్వే " రహస్యం చెపుతున్నట్టు నింపాదిగా మందలించింది అమ్మ.

నాకు నవ్వు వచ్చింది.

అమ్మకి ప్రకాష్‌పై అనుమానం. ప్రకాష్‌కి నాపై అనుమానం......

దాంపత్యాదర్శం ఒకరిపై మరొకరి శారీరక పహారా చేయటమేనా? జీతం లేని పోలిసింగ్....

ఉద్యోగవిషయం చెప్పి అమ్మని ఒప్పించటం కష్టం. అసలు అమ్మ నావైపు నాన్నాగారిని కాదని నిలబడలేదు.

" అమ్మా ! నాకు చదువుకోవాలని ఉంది. చదువుకుంటాను.

ప్రోత్సహించకపోయినా పర్లేదు. అడ్డురాకు " మెల్లగా స్పష్టంగా చెప్పాను.

బిత్తరపోయినట్టు చూసింది.

" నీకేమైనా పిచ్చిపట్టిందా? స్పృహ వుండే మాట్లాడుతున్నావా " రెచ్చిపోతూ అడిగింది.

" నేనేదో కానిపని చేస్తున్నట్టు ఎందుకలా ఇరిటేట్ అవుతావ్ ? చదువుకోవటం అన్నది ఏ విధంగానూ అగౌరవమూ, అప్రతిష్ఠా కాదు కదా " మెల్లగా అన్నాను.

" పెళ్లయ్యాక చదువు ఏంటి " ఆరాగా అడిగింది.

" పెళ్లికి ముందు వద్దన్నారు. పెళ్లయ్యాకేగా ప్రకాష్ చదువుకుంటున్నాడు " అన్నాను.

స్త్రీలు అన్ని రంగాలలో విజయపతాకాలు ఎగరేసే ఈ కాలంలో కాస్త చదువుకోడానికి నాలాంటి అమ్మాయిలు ఇంకా అందరితో పోరాడాల్సిన స్థితిలోనే వున్నారు. మరోవైపు వేలిముద్రల పడతులెందరో.

" మీ ఆయన ఒప్పుకున్నాడా " ఆరా తీసింది.

" తనతో మాట్లాడాలని ప్రయత్నించాను. అవకాశం ఇవ్వలేదు. పైగా మా ఇద్దరికీ పెద్ద గొడవే జరిగింది. నేనతనితో ఉండలేనమ్మా. విడిపోవాలని నిశ్చయించుకున్నాను " అన్నాను.

అమ్మ సమస్తమూ బిగుసుకుపోయినట్టు చూస్తుండిపోయింది. కాసేపటికి కాస్త తేరుకుంటూ " స్వప్నా! నేనేం చె[illegible]మ్మా. పెళ్లికానంతవరకే మా బాధ్యత. ఇప్పుడంతా మీ అత్తగారి ఇష్టం. నాకు ఎందుకో నువ్వు సంతోషంగా లేవనిపిస్తోంది. కారణాలు ఏమైనా కావొచ్చు. సర్దుకుపోవడానికే ప్రయత్నించు. విడిపోవటం ఏంటి? విడిపోయి ఏం చేస్తావ్? నీకో పిల్లాడు వున్నా బాగుండు. ఇలాంటి ఆలోచనలు రావు. మేం నీ విషయంలో కల్పించుకోవటం బాగుండదు ".... అమ్మలో నిస్సహాయత..... మరోవైపు తల్లి హృదయం....

అమ్మని బాధపెట్టటం ఏంటి........

కాని అమ్మనే కాదు ఆంటీని బాధపెట్టే సంఘటన రెండ్రోజుల తర్వాత జరిగింది.

ఆంటీతో బత్తాయిరసం తాగిస్తున్నాను. అనంత్ వచ్చాడు. చేతిలో కవరు. నాకిచ్చాడు. విప్పి చూశాను. వారం రోజుల క్రితం నేను అటెండయిన ఇంటర్వ్యూ ఫలితం.

నాకు ఉద్యోగం వచ్చింది.

హాస్పటల్లో ఎంక్వయిరీ కౌంటర్ అసిస్టెంట్ ఉద్యోగం.

అనంత్‌కి కవర్ అందించాను. చదివి " కంగ్రాట్స్ " అన్నాడు.

" ఏంటమ్మా" అడిగారు ఆంటి

చెప్పాను.

" ఉద్యోగమా ? నీకా ? మనం మరో వారం రోజుల్లో ఇక్కడ్నుంచి వెళ్లిపోతున్నామమ్మా " అన్నారు.

" నేను రావటం లేదు "

" ఎందుకని "

" నేను ప్రకాష్‌నుంచి విడిపోవాలనుకుంటున్నాను "

ఆంటి, సుందరమ్మగారు, అనంత్ నావైపే చూస్తున్నారు.

ఆంటి చూపు మెల్లగా అనంత్ వైపు తిరిగింది .

అనంత్ చూపులు అతని చేతుల్లోవున్న నా అపాయింట్‌మెంట్ ఆర్డర్‌పై వున్నాయి.

" జాయినింగ్ రిపోర్ట్ ఎప్పుడిస్తావ్ "

" రాసిస్తారా " అడిగాన్.

అనంత్ సరేనని వెళ్లిపోయాడు.

" నువ్వు ఆలోచించి ప్రవర్తిస్తున్నావా లేక ప్రలోభాల్లో పడుతున్నావా " అడిగారు ఆంటి.

" ఆలోచించే "

" చూడమ్మా స్వప్నా ప్రకాష్‌కి ఏదైనా విషయంలో మాటపట్టింపు వచ్చినా ఎలాగోలా నువ్వే సర్దుకుపోవాలి. ఈ చదువులు, ఉద్యోగాలు నిన్ను ఒంటరిని చేస్తాయి. మొగవాళ్ళు అవకాశవాదులు. నిన్ను వెంబడిస్తారు. విసిగిస్తారు. నీ ఒంటరి బతుకుని అవమానపరుస్తారు. వారం రోజులు ఇక్కడ వుండాల్సిందేముంది. ఈ మందులు మన వూళ్లోనే వేసుకోవచ్చు "

అన్నారు.

"ఆంటీ ! నేను ఎక్కడికీ రాను " స్పష్టంగా చెప్పాను.

" అబ్బాయి ఇక్కడలేడు. నువ్విప్పుడిలా మాట్లాడితే ఎలా "

" ప్రకాష్‌తో మాట్లాడాల్సింది ఏంలేదు " అన్నాను.

" మీ మావయ్యగారు రానీ, మీ వాళ్లని రమ్మంటాను అప్పుడు మాట్లాడుకుందాం " ఆంటి అన్నారు.

** ** **

రెండ్రోజుల తర్వాత అనంత్ ఇంటికి వెళ్లాను .

బయటకి వెళ్లటానికి రెడీ అవుతున్నాడు. జాయినింగ్ రిపోర్ట్ రాసి టైప్ చేసిన పేపర్ అందించాడు.

" థ్యాంక్యూ " అన్నాను.

" పనేం లేకపోతే నాతో రాకూడదు "

" పనేం లేదు " అన్నాను.

అనంత్ సిటీ అవుట్‌స్కర్ట్స్‌లో వున్న ఓ ఫామ్ హౌస్‌కి తీసుకెళ్ళాడు. మేం వెళ్లేసరికే పదిహేను-ఇరవైమంది అమ్మాయిలు అబ్బాయిలు వున్నారు. అంతా వుషారుగా, చలాకిగా వున్నారు. అనంత్ దాదాపు అందరిని నాకు పరిచయం చేసాడు.

రాజకీయాలు, సాహిత్యం, మ్యూజిక్, సినిమా, పెయింటింగ్, వంట వాట్‌నాట్ అన్నింటి గురించి అనర్గళంగా మాట్లాడేసుకుంటున్నారు.

పత్రికల్లో, వేరువేరు రాజకీయ వుద్యమాల్లో పనిచేస్తున్నవాళ్ళు, యాక్టివిస్టులు.

పుస్తకాల్లో - పేపర్లలో చదువుకున్న కొత్త ప్రపంచం కళ్ల ము[illegible]పిస్తుంటే నా మనసంతా వుద్వేగభరితమయింది.

ఆ వాతావరణంలో నేనేమాత్రం కొత్తగా ఫీల్‌కాకుండా అనంత్ అతని స్నేహితులు జాగ్రత్త తీసుకున్నారు.

అటు నుంచి తిరిగి వస్తున్నాం. నెలవంక రాత్రులేమో చుట్టూ చీకటి . చిన్న చలి. రద్దీ లేని రోడ్లు . రయ్ఁరయ్ఁన వెళుతున్న బైక్ . రివ్వున పలకరిస్తోన్న గాలి. అతని మెడ చుట్టూ చేతులేసి దగ్గరగా కూర్చోవాలనే అంతరాలలోని కోరికని చాల కష్టపడి అణచుకున్నాను.

పెళ్లయిన సంవత్సరకాలంలో ఒక్కసారి కూడా నాలో ప్రకాష్‌ని స్పృశించాలనే కోరిక కలగలేదు. దగ్గరతనుపు ఇష్టం వేయలేదు.

అనంత్ విషయంలో ఇలా ఎందుకు జరుగుతూంది.అతను నవ్వినా, మాట్లాడినా, మౌనంగా వున్నా అసలు అతని ప్రతి కదలికా మనసుని రాగరంజితం చేస్తున్నాయెందుకో.

గోరింకలు, కోయిలలు,రామచిలకలు, పూసేపూలు రుతువులతో తాదాత్మ్యత పొందుతుంటే నేనేం చేశానని నాకీ వియోగం......

నువ్వంటే ఇష్టం..... ప్రేమ .... నీ సాంగత్యం కావాలి..... నీ ఆకర్షణ నుంచి నన్ను నేను దూరంగా పెట్టుకోలేను..... వూహూఁ... ఇవి చెప్పటం ఎంత కష్టం.... ఎంతో మంచి విషయాలు... ఆనందపెట్టేవి..... ఆనందాన్ని పొందేవి అయినా ఇవి [illegible]ప్పలేం.. చెప్పటానికి ఎంత సందేహిస్తాం. ఎన్నెన్ని ఆలోచి[illegible]..... ఎన్నాళ్లో వేచి చూస్తాం.. చెప్పగలనా ... హేతువు లేని ఈ స్పందనలని భావాలని నేను చెప్పగలనా...

ఏం చూసి ఇష్టపడ్డావ్... అవునూ ఏం చూసి ఇష్టపడతాం..... ఆస్తి..... హోదా.. చదువు... సంస్కారం వూహూఁ....ఇవి ఏవి కాదేమో...గుండెలని పలకరించే చిన్ని నవ్వా ?మనసుని పులకింపచేసిన ఓచూపా... మాటలు చాల తక్కువ భావాలని వ్యక్తం చేయగలిగే భాష వుందా నిన్ను చూస్తే భయం కలగటం లేదు.నీ నుంచి పారిపోవాలనిపించటంలేదు. దగ్గరగా చాల దగ్గరగా నీ ఎదకి అతి సమీపస్తురాలిలా బంధనాలు లేకుండా స్నేహితురాలిలా వుండిపోవాలనిపిస్తోంది.

అనంత్ ! నా గుండె సవ్వడి నీకు వినిపిస్తోందా.... కళ్లల్లోంచి కన్నీళ్లు. ధారగా కారుతున్నాయి.

ఇంటి దగ్గర వదిలి అనంత్ వెళ్లిపోయాడు.తెల్లారేసరికి అంకుల్, ఆదిలక్ష్మి, అనంతలక్ష్మి, ప్రభాకర్, అమ్మా, నాన్నగారు, అన్నయ్యా వచ్చారు. పంచాయితీ మొదలయింది.

మాటలు...... మాటలు...... మాటలు...

ఎట్టి పరిస్థితుల్లోను నేను ప్రకాష్‌తో ఉండను. ఉండలేను. నన్ను అవమానపర్చాడు. కొట్టాడు. తిట్టాడు. అనుమానించాడు. అసలు మా ఇద్దరికి కుదరదు " స్పష్టంగా చెప్పేశాను.

" అనంత్ మాయలో పడ్డావా " వెటకారంగా అడిగింది ఆదిలక్ష్మి.

నవ్వాను.

పెళ్లి... బలంగా మనసులలో నాటుకుపోయిన మహమ్మారి కదా.

అందులోంచి వెళ్లిపోవటం మానవజాతి అస్థిత్వాన్నే కాదంటున్నామనేంత భయాన్ని కలిగిస్తుందా ?

ఒక రోజు రెండ్రోజులు కాదు. దాదాపు నెల్లాళ్లు పోరాడాను. ఈ లోగా ఉద్యోగంలో జాయిన్ అయిపోయాను.

అనంత్.... అనంత్ అంటూ నాదగ్గర అతనిపై కారాలు మిరియాలు నూర్తున్నారు కానీ అతని ఎదురుగా నిలబడి ఒక్కమాట మాట్లాడలేరు వీళ్లు. ఆంటీ వాళ్లు వెళ్లిపోలేదు. వుండటానికి ఇల్లంటూ కావాలిగా. ఒక గది అద్దెకి దొరికింది . ఆంటీ వాళ్లు వెళ్లే రోజున ఆ గదిలోకి మారుదాం అనుకున్నాను.

**తెంచుకోవాలనుకోవాలే**
**కానీ, తెంచుకోవటం ఎంతసేపు**
**సన్నని నూలుపోగుల బలహీన**
**బంధనం కదా వివాహబంధం.**

ఆ రోజు సాయంత్రం హాస్పటల్ నుంచి ఇంటికి వచ్చేసరికి ఆంటి దగ్గర కూర్చుని మాట్లాడుతున్న వ్యక్తిని చూసి ఆశ్చర్యపోయాను.

ప్రకాష్ !

ఇద్దరం ఒకరినొకరు చూసుకున్నాం కానీ పలకరించుకోలేదు.

రాత్రి ఎనిమిదింటప్పుడు తిరిగి పంచాయితీ మొదలయింది. నా నిర్ణయంలో మార్పు రాకపోయేసరికి ప్రకాష్ ఆవేశంలో రెచ్చిపోయి కొట్టడానికి చెయ్యి ఎత్తి ఆ దెబ్బ మీద పడేలోగా నేను అతని చేతిని ఆపి కొట్టేవా మర్యాద దక్కదు " కఠినంగా చెప్పాను.

" చూస్తానే నువ్వెలా నా నుంచి పోయి బ్రతుకుతావో, డైవర్స్ ఇవ్వను ".

" డైవర్స్ ఎవడిక్కావాలి "

" నువ్వు నాతో పెళ్లిని కాదని బ్రతకలేవ్‌గా "

" తాడు ముడి వేయడమే పెళ్లయితే తాడు తెంపితే " బంగారు గొలుసుకి ఆ చివరా ఈ చివరా తాడుతో కట్టివున్న సూత్రాలని కట్ చేసి ప్రకాష్‌పైకి గిరాటేసాను.

" ఏంటది ఏంటది " కంగారు అందర్లో.

" నువ్వు వేసిన ముడులు కూడా లేవ్ " అనేసి బయటికి వచ్చేస్తుంటే అమ్మాయి ఒక్కదానివి వెళ్ళిపోతున్నావా ! ఉండగలవా " దిగులుగా అడిగారు సుందరమ్మగారు.

" మీరు ఎప్పుడైనా రావొచ్చు నన్ను చూడ్డానికి " సుందర్మగారికి చెప్పి బయటకి వచ్చేశాను.

తెంచుకోవాలనుకోవాలే కానీ తెంచుకోవటం ఎంతసేపు సన్నని నూలుపోగుల బలహీన బంధనం కదా వివాహబంధం.

×× ×× ××

చిన్న గది. చాప. కూజా. కొన్ని బట్టలు. పుస్తకాలు.

వసంతకాలపు చిగురులా నవనవలాడుతోంది హృదయం. అనంత్ మంచిపుస్తకాలని, సంగీతాన్ని, సినిమాలని పరిచయం చేశాడు.

జర్నలిస్ట్ వుద్యోగంపట్ల నాకెంతో ఇష్టం వుండటం చూసి వార్తలు ఎలా రాయాలో అనంత్ నేర్పించటం మొదలుపెట్టాడు. గంటలు గంటలు ఎదో ఒక ఇష్యూగురించి చర్చించేవాళ్లం. డిప్లమో ఇన్ జర్నలిజంలో జాయిన్ అయ్యాను.

జాగింగ్ వెళ్లటం అలవాటయింది.అనంత్ నా గదికి వచ్చేవాడు. నేను అనంత్ ఇంటికి వెళ్లేదాన్ని.

నేను ఇంటి నుంచి గదిలోకి వచ్చేసిన కొద్ది రోజులకి మేమిద్దరం శ్రీశైలం వెళ్లాం. ఆ అడవిలో తిరిగి తిరిగి అలసిపోయి కృష్ణ వొడ్డున అతని ఒడిలో తల పెట్టుకొని పడుకున్నాను. అప్పుడతను వంగి నా నుదిటిపై ముద్దుపెట్టుకున్నాడు. నాలో అంత శక్తి వుందని నాకే తెలియదు. మోహార్తితో అల్లుకుపోయాను.

ప్రకాష్ చెయ్యి తగిలితేనే గొంగళిపురుగులు పాకినట్టు కంపరమెత్తిపోయేది. అనంత్ గుర్తొస్తేనే హృదయ మైదానంపై మోహపు మువ్వలు నర్తిస్తున్నాయి.

సంవత్సరం తిరిగేసరికి పత్రికలో జాయిన్ అయ్యాను. ఆ రోజు పేపర్‌లో గిల్ మహిళా ఆఫీసర్‌తో అసభ్యంగా ప్రవర్తించిన న్యూస్ వచ్చింది. ఆ న్యూస్ ఐటమ్ గురించి నేను సీరియస్‌గా అనంత్ ఇంట్లో అనంత్‌తో చర్చిస్తున్నాను. అనంత్ అసలా విషయాన్ని పట్టించుకోకుండా క్షణక్షణానికి దగ్గరకి లాక్కుని ముఖమంతా ముద్దులు పెట్టేస్తున్నాడు.

" అనంత్ ! ఏంటది. ముందీ న్యూస్ గురించి మాట్లాడు "

" మాట్లాడుతున్నావుగా. అయినా ఇలా కూర్చుని కూడా మాట్లాడుకోవచ్చు " అన్నాడు.

అనటమైతే అన్నాడు కానీ అతని కాన్‌సన్‌ట్రేషన్ అంతా ముద్దులు పెట్టటం పైనే వుంది.

నాకు చిర్రెత్తుకొచ్చింది.

" అరే అనంత్ ! నీకు ఇంట్రస్ట్ లేదా "

" ఎందుకు లేదూ... బోల్డంత వుందే "

ఈ మధ్యకాలంలో రెండుమూడుసార్లు అనంత్ ఇలా ఉండే అని మాట్లాడటం.

చర్చించాల్సిన విషయం పట్ల శ్రద్ధ లేకుండా వుండటం. తను నా గదికి వచ్చినప్పుడు నన్ను ఏ పని చేసుకోనివ్వడు. అతని చేతులు నన్నెప్పుడూ డిస్ట్రబ్ చేస్తూనే వుంటాయి. నా విషయాల పట్ల క్యూరియాసిటీ.

ఎంత మంచి స్నేహితుడైనా మగవాడేగా.... ఎక్కడోచోట ఎప్పుడో ఒకప్పుడు నా స్వేచ్ఛాయుత జీవితంపై అతని ఆధిపత్యపు పొర పల్చగానైనా వాలే ప్రమాదం వుంది.

కేర్‌ఫుల్. బి కేర్‌ఫుల్ !

తాతగారు - నాన్నగారు -అన్నయ్య -భర్త ...వీళ్లందరి ఆధిపత్యపు అగాధాలని చూసిన నేను స్నేహితుడి ఆధిపత్యపు లక్షణాలని గుర్తించలేనా .....

ఆత్మీయతైనా - పెళ్లైనా - ప్రేమైనా నా స్వేచ్ఛకి కాస్త ఆటంకం కలిగించినా సహించలేను.

నేను పయనించే మార్గాలలో ముళ్ళుంటాయి. రాళ్ళుంటాయి. గాజు పెంకులుంటాయి. పర్వతాలు,లోయలు మైదానాలు, అరణ్యాలవెంట ప్రయాణం. పాదాలు రక్తసిక్తమయినా, శరీరము అలసిపోయి సొమ్మసిల్లిపోయినా బాధ లేదు. భయమూ లేదు.

ఎన్నెన్ని గాయలు. ఎంత మంట. అయినా వెర్రి ఆశ.

నిన్నా - నేడు -రేపు. ఆశ - వెర్రి ఆశ - వెర్రెత్తించే ఆశ.

ఎన్నెన్ని వేలవేల నేడులు నిన్నలుగా మారిపోయాయో. అయినా ఆశే. హృదయాన్ని శాంతిగా నిలిపే ప్రేమ ఏ మార్గాంతంలోనైనా లభిస్తుందనే వెర్రి ఆశ.

ఆ ఆశే ఆలంబన. ఆ ఆశే జీవనరాగం.

అప్పుడప్పుడూ మమతానురాగాల పల్లకిలో వూరేగిస్తునే జలతారు పరదాలలో హృదయాన్ని ఒద్దికగా దాచాలనుకునే వ్యక్తుల పరిచయం.

ఊఁహూఁ ! ఇదికాదు.

రవ్వంత బంధమైనా లేని ప్రేమ. చిరుగాలికి కూడా చోటులేని గాఢపరిష్వంగం !

అవధులెరుగని ప్రేమ !

ఏ విశ్వాంతరంలో దొరుకుతుందో. దొరుకుతుందా ? !

అంతం దాకా అన్వేషణ.

స్థిరంలేదు. అటు ఇటూ విశ్రాంతిని ఎరుగక తిరగటమే.

కొత్తకొత్త కలలు .... విన్నూత్నమైన ఆశలు.

చీకటి లోయలలో లోతుల్లో వెన్నెల మైదానాలే కౌగిలించుకుంటామో, అగ్నిధారలే ఆక్రమించుకుంటామో ఏమో !

ఏ స్వేచ్ఛా మోహజలపాతపు అంచులో అంతమో... ఆత్మార్పణమో.....

*A duet between you and me.....* *